ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 10, ఫిబ్రవరి 2023 16 పేజీలు

## పాలేరుకు పెద్ద పాలేరుగా పనిచేశా..

### మళ్ళీ అవకాశం ఇస్తే పాలేరును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



2లో...

# శ్రీరస్తు.. శుభమస్తు

- శ్రీసీతారాముల కల్యాణానికి ముహూర్తం ఖరారు
- మార్చి 22నుండి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు
- మార్చి 30న కల్యాణ మహోత్సవం
- 31న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రుల కల్యాణ మహోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈ మేరకు దేవస్థానం వైదిక కమిటీ గురువారం శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నికబ్రహోత్సవాల వివరాలు వెల్లడించింది. శోభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి చైత్ర శుద్ధ చతుర్ధశి మరియు పూర్ణిమ బుధవారం వరకు అనగా 22.03.2023 నుండి 05.04.2023 వరకు వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నిక బ్రహ్మోత్సవములు జరుగనున్నాయని పేర్కొన్నారు. మార్చి 30న "శ్రీరామనవమిగా ముహూర్తం ఖరారు చేసిన వైదిక కమిటీ ఆ రోజున 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శ్రీసీతారాముల తిరుకళ్యాణోత్సవము జరుగుతుందని వెల్లడించింది.



2 లో..



# వేళా.. పాళా లేకుండా.. విద్యుత్.. కోతలు

- ఆగమాగవుతున్న అన్నదాతలు
- చేతులెత్తేస్తున్న క్షేత్రస్థాయి విద్యుత్ శాఖ అధికారులు

చింతకాని, ప్రభాతవార్త : వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు పెడుతుండడంతో వ్యవసాయ రైతాంగం ఆగమాగమవుతుంది. విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జనవరి 1, 2018 నుండి వ్యవసాయ రైతాంగానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాటి నుండి వ్యవసాయ రైతాంగానికి విద్యుత్ సరఫరా అందుతుంది. కాగా ఇటీవల వ్యవసాయ రైతాంగానికి ఆరకొరగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అప్రకటిత కోతలు విధిస్తుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

2 లో..



### ఖమ్మం జిల్లాలో ప్రవేశించిన

# రేవంత్‌రెడ్డి పాదయాత్ర

- అపూర్వ స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- లచ్చతండాలో బస చేసిన రేవంత్
- నేడు కామేపల్లి మండలంలో పాదయాత్ర
- కొత్త లింగాల సభకు భారీ జన సమీకరణ
- దివంగత సీఎం వైఎస్ఆర్ బాటలోనే టీపీసీసీ చీఫ్

కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం బర్లగూడెం శివారు లచ్చతండాలో గురువారం రాత్రి ప్రవేశించింది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో యాత్ర ముగించుకొని మండలంలో ప్రవేశించింది. రేవంత్‌రెడ్డి రాత్రి లచ్చతండాలోనే బస చేశారు. నాడు దివంగత సీఎం వైఎస్ఆర్

వివరాలు 2 లో..




### దస్తావేజు రిజిస్ట్రేషన్ల స్థానంలో

# హక్కులు సమకూర్చాలి

- అన్‌రిజిస్టర్డ్ డాక్యుమెంట్లను లింకుగా పరిగణించవచ్చు
- ఇన్‌పొండ్లకు "వాలిడేటెడ్" అనే పదం సరికాదు
- వినియోగదారులకు మేలుకలిగే మార్గదర్శకాలు జారీ చేయాలి
- తెలంగాణా హైకోర్టు విప్లవాత్మక ఆదేశాలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త
స్థిరాస్థి రిజిస్ట్రేషన్ల అంశంలో తెలంగాణా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తాజాగా ఇచ్చిన ఆదేశాలు చాలా కీలకమైనవి. ఇందులో అనేక విషయాలను తీర్పుగా వెల్లడించడం జరిగింది. వినియోగదారులంతా నిత్యం ఇబ్బందులు పడుతున్న చాలా సందిగ్ధతలకు హైకోర్టు



2 లో..

# శ్రీరస్తు.. శుభమస్తు..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ బ్రహోత్సవాలలో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు జరిగే క్రతువులను దేవస్థాన వైదిక వివరంగా వెల్లడించింది.... 22.03.2023న పాడ్యమి, బుధవారం, శోభకృత్ నామ సంవత్సరాది "ఉగాది" పండుగ, సాయంత్రం నూతన పంచాంగ శ్రవణం, తిరువీధిసేవలు ప్రారంభం అవుతాయని, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక ప్రయుక్త ద్వాదశ కుండాత్మక చతుర్వేద సహిత శ్రీరామయణ మహాక్రతువు అంకురార్పణము జరుగనుందని తెలిపారు. 26.03.2023న పంచమి, ఆదివారం, ఉదయం ఉత్సవమూర్తులకు విశేష స్నపన తిరు మంజనం, సాయంత్రం బ్రహ్మోత్సవ అంకురా రోపణము, తిరువీధిసేవ, కల్పవృక్ష వాహనం కార్యక్రమాలు జరుగుతుందని పేర్కొన్నారు. 27.03.2023న షష్టి, సోమవారం, ఉదయం ధ్వజపట, భద్రకమండల లేఖనము, సాయంత్రం గరుఢాధివాసం, శేషవాహనంపై తిరువీధిసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 28.03.2023న సప్తమి, మంగళవారం ఉదయం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, చతుఃస్థానాచర్చనము, సాయంత్రం భేరీ పూజ, దేవతాహ్వానము, బలిహరణం, హనుమద్వాహన సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 29.03.2023న అష్టమి, బుధవారం సాయంత్రం ఎదుర్కోలు సేవ, గరుధ వాహన సేవ నిర్వహించనున్నారు. 30.03.2024న "శ్రీరామనవమి, గురువారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు శ్రీసీతారాముల తిరుకళ్యాణోత్సవము జరుగునని, సాయంత్రం శ్రీరామ పునర్వసు దీక్షా ప్రారంభం చంద్రప్రభ, వాహనసేవ, గజ వాహన సేవ జరుగునని పేర్కొన్నారు. 31.03.2023న ధర్మరాజ దశమి, శుక్రవారం "పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవము, శ్రీరామాయణ మహాక్రతు పూర్ణాహుతి, రాత్రి రథోత్సవము జరుగునని తెలిపారు. 01.04.2023న సర్వ ఏకాదశి, శనివారం సాయంత్రం సదస్యం (మహాదాశీర్వచనం), రాత్రి సింహవాహన సేవ జరుగునని, 02.04.2023 ద్వాదశి, ఆదివారం రాత్రి తెప్పోత్సవం, చోరోత్సవం, అశ్వవాహన సేవ జరుగునని తెలిపారు. 03.04.2023న ద్వాదశి మరియు త్రయోదశి, సోమవారం రాత్రి ఊంజల్ సేవ, హంసవాహన సేవ జరుగునని పేర్కొన్నారు. అదేవిధంగా 04.04.2023 త్రయోదశి మరియు చతుర్దశి, బుధవారం ఉదయం వసంతోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహన సేవ, 05.04.2023 చతుర్దశి మరియు పూర్ణిమ, బుధవారం ఉదయం చక్రతీర్థం, సూర్యప్రభ వాహనం, సాయంత్రం పూర్ణాహుతి, సార్వభౌమ సేవ, శేషవాహన సేవ, ధ్వజావరోహణం, ద్వాదశప్రదక్షిణలు, ద్వాదశారాధనలు, శ్రీపుష్పయాగం వంటి క్రతువులు జరుగునని తెలియజేశారు.

-శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులు గమనించాల్సినవని పుష్కర సామ్రాజ్యపట్టాభిషేక సందర్భంగా నూతన వాహనములతో తిరువీధి సేవలు జరుగునని, 22.03.2023 నుండి 05.04.2023 వరకు బ్రహ్మోత్సవముల కారణంగా నిత్యకళ్యాణములు జరుపబడవని దేవస్థాన వైదిక కమిటీ పేర్కొంది. అదేవిధంగా 26.03.2023 నుండి 05.04.2023 వరకు దర్బార్ సేవలు జరుపబడవని, 26.03.2023 నుండి 11.04.2023 వరకు పవళింపు సేవలు జరుపబడవని తెలియజేశారు. 12.04.2023న నూతన పర్యంకోత్సవము, 27.04.2023 పునర్వసు శ్రీరామపునర్వసు దీక్షా విరమణ, సాయంత్రం రథోత్సవము, 28.04. 2023న పట్టాభిషేక కార్యక్రమాలు జరుగునని కావున భక్తులు గమనించాల్సిందిగా తెలియజేశారు.

# వేళా.. పాళా లేని విద్యుత్ కోతలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇటీవల ఎప్పుడు కరెండు వస్తుందో .. ఎప్పుడు పోతుందో.. ఎప్పుడో ట్రిప్ అవుతుందో క్షేత్రస్థాయిలోని సిబ్బందికే సమాచారం లేకుండా పోతుండడంతో నిర్వాహకులు సైతం చేతులెత్తేయాల్సిన పరిస్థితి దాపురించింది. ఇటీవల విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో .. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో కొంతమంది వ్యవసాయ రైతులు పంపు సెట్ల వద్దనే జాగారాలు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటీవల వ్యవసాయ రంగానికి రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా వస్తుండడంతో వ్యవసాయ పంపు సెట్ల వద్ద నిద్రాహారాలు మాని పంట పొలాలకు నీళ్ళు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం వేళల్లో విద్యుత్ రంగానికి మరీ దారుణంగా సరఫరా జరుగుతుంది. అప్రకటిత విద్యుత్‌కోతలతో చిరుపొట్టదశకు వచ్చిన పంటలు నీళ్ల లేక నోరులు తెరిచే ప్రమాదం దాపురించిందని వ్యవసాయ రైతాంగం గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు నిర్ధిష్టమైన ప్రణాళిక ప్రకారం విద్యుత్‌ను సరఫరా చేసి వ్యవసాయ రైతంగానికి ఏ మేరకు బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సిందే..

# ఖమ్మం జిల్లాలో ప్రవేశించిన రేవంత్‌రెడ్డి పాదయాత్ర

**(మొదటి పేజీ తరువాయి..)**



పాదయాత్ర సమయంలో చేసిన బస సమీప ప్రదేశంలోనే రేవంత్‌రెడ్డి కూడా బస చేశారు. వైఎస్‌ఆర్ బాట లోనే యాత్రను సాగించనున్నారు. శుక్రవారం ఉదయం లచ్చతండా నుండి 9గంటలకు పాదయాత్ర ప్రారంభమై బర్లగూడెం, పొన్నెకల్లు, బండిపాడు క్రాస్‌రోడ్డు, గోవింద్రాల బంజర, గోవింద్రాల, పాతలింగాల క్రాస్‌రోడ్డు, కొత్తలింగాల వరకు సాగనుంది. సాయంత్రం 5గంటలకు కొత్తలింగాల క్రాస్ రోడ్డులోని దివంగత మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి విగ్రహం సెంటర్‌లో భారీ సభను నిర్వహించనున్నారు. సభ విజయవంతానికి మండల, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ భారీ జన సమీకరణ చేస్తుంది. సభ అనంతరం కొత్త లింగాల నుంచి ఇల్లందు నియోజకవర్గ కేంద్రానికి రేవంత్‌రెడ్డి పాదయాత్ర బృందం బయలుదేరి వెళ్లనుంది. ఏది ఏమైనా టీపీసీసీ రేవంత్‌రెడ్డి రాకతో కామేపల్లి మండలంతో పాటు, ఇల్లందు నియోకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో, అభిమానుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

ఈ సందర్భంగా యాత్ర రదసారథి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సారథ్యంలో జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు తదితరులు రేవంత్‌కు అపూర్వ స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పాలేరుకు పెద్ద పాలేరుగా పనిచేశా

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన మాట కోసం నియోజకవర్గం అభివృద్ధి కొరకు పెద్ద పాలేరుగా పని చేసానని, భగవంతుడు అవకాశం ఇస్తే పాలేరు నియోజకవర్గంను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి లోని వసుంధర ఒకేషనల్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకుడు స్వర్గీయ ఈగ వెంకటేశ్వరరావు 76వ పుట్టినరోజు వేడుకలతో పాటు ఆకళాశాల వార్షికోత్సవ వేడుకలను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పూలు జల్లుతూ కోలాటబృందంతో వసుంధర ఒకేషనల్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఘనస్వాగతం పలికారు. ఆతర్వాత వసుంధర ఒకేషనల్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకుడు స్వర్గీయ ఈగ వెంకటేశ్వరరావు దంపతుల చిత్రపటంకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా చిత్తశుద్ధితో చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో తాను గెలిచిన తర్వాత మంత్రిగా రెండు, మూడేళ్ళల్లో పాలేరు నియోజకవర్గంను అభివృద్ధి చేసానని ఆయన చెప్పారు. నేలకొండపల్లిలో జన్మించిన శ్రీభక్తరామదాసు జీవిత చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోవాలనే ఉద్దేశ్యంతో రూ.4కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని ఆయన అన్నారు. ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల నూతన భవనాలను నిర్మించామని ఆయన చెప్పారు. నేలకొండపల్లి ప్రజల కోరిక మేరకు జాతీయ రహదారిని గ్రామంలో నుంచి పోనివ్వకుండా రూట్ మార్చామని ఆయన చెప్పారు. పాలేరు పాత కాలువను రూ.70కోట్ల నిధులతో పూర్తి చేసానని ఆయన చెప్పారు. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ శాతం నీటి పారుదల సౌకర్యం ఉన్న నియోజకవర్గం పాలేరు నియోజకవర్గమేనని ఆయన చెప్పారు. ఇంకో నాలుగేళ్ళ తర్వాత పాలేరు నియోజకవర్గం లాంటి నియోజకవర్గం మరొకటి ఉండదని ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరుకు తీసుకువస్తానని ఆయన అన్నారు. అనంతరం, బుద్దారం గ్రామ సర్పంచ్ సామినేని శిరీష, వాసు దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులు అఖిల్, శ్రావ్యలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిఐజివో కే.రవిబాబు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు, ఆసంఘం ప్రతినిధి కుంచం కృష్ణారావు, నేలకొండపల్లి సిహెచ్‌వో వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నలమల వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు సాధు రమేష్‌రెడ్డి, జూకూరి గోపాలరావు, వసుంధర ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఈగ అనీల్‌కుమార్, డైరక్టర్‌లు ఈగా ఆనంద్‌కుమార్, విజయకుమార్, ఈగ కన్యకుమారి, ముక్కా మనోహర్, మండల బిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, ముత్తినేని వీరయ్య, కొమ్మూరి నరేష్, కడియాల నరేష్, కాసాని నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, యడవల్లి సైదులు, చవళం వెంకటేశ్వరరావు, కొత్తా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజు రిజిస్ట్రేషన్ల స్థానంలో హక్కులు సమకూర్చాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

వారు ఒక దారి చూపించారు. దీనికి సంబంధించిన ఆసక్తికర సమాచారం ఇలా ఉన్నది.

**దస్తావేజు రిజిస్ట్రేషన్ల స్థానంలో హక్కులు సమకూరేలా చూడాలి :**

ఇది చాలా కీలకమైనది. అసలు దస్తావేజులేంటి ? హక్కుల కల్పనలేమిటి ? ఏదేని ఒక స్థిరాస్థిని అమ్మకందారునుంచి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే..,తద్వారా సర్వ హక్కులు వచ్చినట్లే కదా ? అనే ఒక సాధారణ అభిప్రాయం అందరిలోనూ ఉంటుంది. ఇదే తప్పు. ఒక వ్యక్తి తన ఆస్థిని మరొకరికి రిజిస్టర్ చేసినంత మాత్రాన, ఈఒక్క ప్రక్రియ ద్వారా మాత్రమే హక్కులు బదలాయింపబడవు. దీన్ని కేవలం "డీడ్‌రిజిస్ట్రేషన్" అనే పేరుతోనే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వ్యవహరిస్తూ ఉన్నది. వెబ్‌సైట్‌లో కూడా మనకు "డీడ్‌డిటైల్స్" అనే పదమే కనిపిస్తుంది. డీడ్ అంటే దస్తావేజు అని అర్థం. కేవలం దస్తావేజు తయారవ్వగానే ఆ ఒక్క కాగితం ద్వారా హక్కులు సంక్రమించబడవు. ఉదాహరణకు సబ్ రిజిస్ట్రార్ ని మేనేజ్ చేసేసి, చార్‌మినార్‌ని ఎవరిద్వారానో "డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు". అంటే ఇక్కడ డీడ్ ఒక్కటే నమోదయింది. కానీ అలా డీడ్ పొందిన వారి చేతుల్లో అది అలంకార ప్రాయంగా మిగులుతుంది తప్ప..,ఆ చార్‌మినార్ మీద అతనికి హక్కులు సంక్రమించవు. సివిల్ వ్యవహారానికి సంబంధించి ఇంకో ఉదాహరణని చూద్దాం. ఒక ఉమ్మడి కుటుంబ (జాయింట్ ప్యామిలీ ప్రాపర్టీ) స్థిరాస్థిని..,ఆ కుటుంబంలోని వారసుల ఆమోదం పొందకుండా..,ఏదేని కుటుంబ సభ్యుడు తత్తిమా వారసుల అనుమతి లేకుండా దాన్ని ఇతరులకు "సేల్ డీడ్" ద్వారా రిజిస్ట్రేషన్ చేసినా..,అలా ఆ ఆస్థిని ఈ డీడ్ ద్వారా కొనుగోలు చేసినవారికి దీని తాలూకూ హక్కులు మాత్రం సంక్రమించబడవు. దీన్ని సివిల్‌కోర్టు పరిభాషలో "నల్‌అండ్‌వైడ్" అంటారు. అంటే "అమ్మినవారికి హక్కులు లేనప్పుడు.,కొన్నవారికి కూడా హక్కులు సంక్రమించవన్నమాట". ఇదీ సంగతి. ఇప్పటిదాకా భారతదేశ వ్యాప్తంగా ఇలా డీడ్ రిజిస్ట్రేషన్ విధానమే కొనసాగుతున్నది. ఈ క్రమంలో తాజాగా తెలంగాణా హైకోర్టు వారు దీనిపై స్పష్టత ఇచ్చారు. "దస్తావేజు రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రక్షాళణ చేసి, హక్కులు సంక్రమించేలా చూడాలని" బెంచ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. డీడ్‌రిజిస్ట్రేషన్ కాకుండా టైటిల్ రిజిస్ట్రేషన్ ఆవశ్యకతని గుర్తించాలని దాని సారాంశం. ఐతే ఇప్పటికే దేశవ్యాప్తంగా ఈ విషయంలో మార్పులకోసం ముసాయిదా తయారవుతున్నది కూడా. మరో రిట్‌పిటిషన్ నెంబర్: 20711/2021 లో కూడా గౌరవ జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డి ఈ ప్రస్తావన తెచ్చారు. "డీడ్ రిజిస్ట్రేషన్ అనేది ఒక ఆస్థిపైన హక్కుల్ని మాత్రం నిర్ధారించదు" అనే వ్యాఖ్య కూడా ఇదొక సైటేషన్ అవుతుంది.

**అన్‌రిజిస్టర్డ్ డాక్యుమెంట్లను లింకుగా పరిగణించవచ్చు :**

ఒక వ్యక్తి తన వద్ద ఉన్న స్థిరాస్థిని రెండవ వ్యక్తికి అమ్మేసందర్భంలో.,దీనికి అన్‌రిజిస్టర్డ్ డాక్యుమెంట్ మాత్రమే లింకు డాక్యుమెంట్‌గా ఉన్నాసరే..,దీని ఆధారంగా డీడ్‌రిజిస్ట్రేషన్ చేయవచ్చని గౌరవ హైకోర్టు తీర్పుచెప్పడం విశేషం. ఈ పూర్వపు లింకు కూడా రిజిస్టర్డ్ అయి ఉండాల్సిన నియమం అవసరం లేదని, కాకపోతే రిజిస్టర్ కాని ఈ లింకు డాక్యుమెంట్ మాత్రం ప్రభుత్వానికి సంతృప్తికరమైన స్టాంప్‌డ్యూటీ చెల్లించి ఉండాలని, అవసరమయ్యే సందర్భాల్లో "ఇన్‌పౌండ్" ప్రక్రియ పూర్తికావాలని న్యాయస్థానం వివరించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 2008లో ఈ అంశానికి సంబంధించి అప్పటి ప్రభుత్వాలు సబ్‌రిజిస్ట్రార్లకు ఒక "సర్క్యులర్" జారీ చేశారు. అన్‌రిజిస్టర్డ్ లింకు డాక్యుమెంట్‌ఆధారంగా, తదుపరి అమ్మకాల సమయంలో దీన్ని మదర్ డాక్యుమెంట్‌గా స్వీకరించరాదని నిబంధన విధించారు. దీన్ని అనుమతించడం ద్వారా బోగస్ దస్తావేజులను సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని, అందువల్ల కఠినంగా వ్యవహరించాలని అందులో షరతులు పెట్టారు. దీంతో అప్పటినుంచీ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తమ ఆర్థిక అవసరాలకోసం ఇలాంటి పరిస్థితులున్న వారు తమ ఆస్థులను అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని న్యాయస్థానం తాజా తీర్పు చెప్పింది. ఇందులోని వెసులుబాటు ద్వారా మోసాలు జరుగుతున్నది నిజమే కావచ్చుకానీ, భారతీయ స్టాంప్స్‌అండ్ రిజిస్ట్రేషన్ ఏక్ట్ 1908 ఏక్ట్‌నెంబర్:16ఆఫ్1908 ప్రకారం, సాదా దస్తావేజుకి కూడా విలువ ఉన్నదనే అంశంతో ఏకీభవిస్తూ, దీన్ని "లింకు డాక్యుమెంట్‌గా" పరిగణించి రిజిస్ట్రేషన్లు చేయవచ్చని హైకోర్టు తీర్పు చెప్పింది. కాకపోతే ఈ తరహా ఇన్‌పౌండెడ్ డాక్యుమెంట్లకు "వాలిడేషన్" అని పిలవకుండా మరో పదాన్ని జోడించాలని చెప్పడం గమనార్హం.

# ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

## తండోపతండాలుగా తరలి వచ్చిన భక్తులు

## శివసత్తుల పూనకాలతో తులతూగిన ఆలయ ప్రాంగణం

**మహాముత్తారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, నిమ్మగూడెం గ్రామాలలో ఆదివాసీల ఆరాధ్య దైవలైన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను బుధ, గురువారాలు ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివసత్తుల పూనకాలతో మారుమ్రోగింది. బోర్లగూడెం సమీపంలోని మొండిగుట్ట వద్ద సమ్మక్కను తీసుకు వచ్చేందుకు పూజారులు నియమ నిష్టలతో తరలి వెళ్లి గుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, బాజభజంత్రీలు ఆరాడంభరాలతో సమ్మక్కను గద్దెల వద్దదకు ఆగమనం చేశారు. ప్రజలు, భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి తమ మొక్కులను సమర్పించుకున్నారు. వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన ప్రజలు ఎదురుకోలు పిల్లలతో పాటు టెంకాయలు కొట్టి కట్నకానుకలు సమర్పించుకున్నారు. అందరూ ఆయూరారోగ్యాలతో ఉండడంతో పాటు పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంట వనజ-కొండాల్ రెడ్డి, ఉపసర్పంచ్, ఆలయ ఛైర్మన్ ఇనుముల సువర్ణ-మల్లేష్, నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచందర్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం, తుడుందెబ్బ వర్కింగ్ ప్రసిడెంట్ గొరిగె కిరణ్, సుంకరి మల్లయ్య, నాయకపోడ్ సేవా సంఘం మంథని డివిజన్ ప్రచార కార్యదర్శి బైరి కొమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు అజ్మీర ధరమ్ సింగ్, ముదురుకోళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.





# వీరభద్రున్ని దర్శించుకున్న రేవంత్‌రెడ్డి



**కురవి,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**

కురవి మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్ర స్వామిని టీపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ,అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, శ్రీనివాస్,విజయ్‌కుమార్, శివుడు, శ్రీకాంత్, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాంచంద్రునాయక్, మాలోతు నెహ్రునాయక్, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, నారాయణ రాజేందర్‌కుమార్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, మోహన్‌రావు, వీరభద్రం,వీరన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉస్మానియా జర్నలిజంలో

# సంగాని మల్లేశ్వర్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**



కేయూ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ కమ్యునికేషన్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. ప్రొ.పి.ఎల్.విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో సుపరిపాలనలో మీడియా పాత్ర: ఎ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ అన్న అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిదానయలయం డాక్టరేట్ ప్రకటించింది. గతంలో కేయూ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొ.మురళీమనోహార్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను సంగాని మల్లేశ్వర్ మొదటి పీహెచ్‌డీ పొందిన విషయం విధితమే. డాక్టర్ మల్లేశ్వర్ జర్నలిజంలో డాక్టరేట్ సాధించడంపట్ల అటు కేయూ ఇటు ఓయూకు చెందిన అకాడమిక్ పరిపాలకులు, అధ్యాపకులు, విద్యార్థులు, నాన్‌టీచింగ్ సిబ్బంది అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు మీటర్లు తప్పనిసరి

## అవగాహన కల్పించిన విద్యుత్ అధికారులు




**నడికూడ, ప్రభాతవార్త:**

ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులు వారి ఇంటికి విద్యుత్ మీటర్లు బిగించుకొని ప్రభుత్వం కల్పించిన ఉచిత 100 యూనిట్ల సిబ్సిడిని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారులు తెలిపారు.దీనిపై నడికూడ మండల కేంద్రంలో ఎస్సీ వాడలో పరకాల ఏడిఈ దేవేందర్ నాయక్,నడికూడ మండల ఏఈ విశ్వప్రసాద్ గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగించుకోవడం వల్ల విజిలెన్స్ అధికారులు వచ్చినపుడు విద్యుత్ చౌర్యం కేసులు అవుతున్నందున ముందుగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.మీటర్లు లేకుండా కొక్కాలు తగిలించి వినియోగించినట్లయితే జరిగే ప్రమాదాలను వివరించారు.అలాగే మీటర్లు లేకుండా కొక్కాలు తగిలించి వినియోగించడం నేరమని తప్పనిసరిగా మీటర్లు లేని ప్రతి ఒక్కరు తమ ఇండ్లకు మీటర్లు బిగించుకోవాలన్నారు.రెండు సార్లు విద్యుత్ చౌర్యం కేసులో చిక్కుకున్నట్లయితే నాన్‌బెయిల్ కేసులు కూడా అవుతాయన్నారు.అంతే కాకుండా మీటర్ లేని ఇంట్లో అద్దెకు ఉన్న వారు విద్యుత్ మీటర్ లేకుండా విద్యుత్ వాడినట్లయితే వారు కూడా విద్యుత్ చౌర్యం చేసినవారవుతారని అధికారులు వెల్లడించారు.మీటర్ లేని వారు వెంటనే మీసేవా కేంద్రాల్లో 970 రూపాయలు కట్టి మీటర్ పొంది బిగించుకొని వినియోగించుకోవాలని లేనిచో చర్యలు తప్పవవని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు,వార్డు సభ్యులు,ఎమ్మార్పీఎస్ నాయకులు దుప్పటి మొగిళి,ఎస్సీలు,విద్యుత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలి

## రాష్ట్ర సమాచార కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్





**మహబూబాబాద్,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**

బాధ్యతగా ప్రతి ఉద్యోగి పనిచెసినప్పుడే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చెరుతాయని రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం నమోదైన పలు కేసులకు సంబందించిన వివరాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పలు కేసులకు సంబందించిన ధరఖాస్తులను పరిశీలిస్తు శాఖల వారిగా సంబందిత అధికారులను సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం అందించడానికి విధులు సవ్యంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.

సమాచార శాఖ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించి ధరఖాస్తుదారులకు కచ్చితంగా సమాచారం అందించాలని, నిర్లక్ష్యం వ్యవహరించకుండా ప్రతి అధికారి బాధ్యతగా పనిచెయాలన్నారు. చట్టంలో ఉన్న ప్రతి సెక్షన్‌కు సమాదానం ఎలా ఇవ్వాలో తెలుసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డెవిడ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కంటినిండా కునుకు తీస్తున్న ఉద్యోగులు..

జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాచారహక్కు చట్టం ప్రకారం ప్రతి వ్యక్తికి బాధ్యతగా ప్రభుత్వ శాఖల అధికారులు వ్యవహరించాలని రాష్ట్ర సమాచార హక్కుచట్ట కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్ చర్చిస్తుంటే మరో పక్క కొంతమంది ప్రభుత్వ అధికారులు కంటినిండ కునుకుతీస్తూ సమాచార హక్కుచట్టం కమీషనర్ చెప్పె మాటలు వినకుండా వ్యవహరించడంతో పలువురు అసహనం వ్యక్తం చెస్తున్నారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని లేకుంటె ప్రజల సమస్యలు అలాగే ఉంటాయని అంటున్నారు.

# దాక్టర్ సాంబయ్య అకాల మరణం తీరని లోటు

## గ్రామీణ దన్వంతరి వైధ్యుల సంఘం అధ్యక్షుడు డా. సత్యనారాయణ

**హసనపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 09:**



హసన్ పర్తి మండలంలోని ప్రముఖ వైధ్యులు డాక్టర్ సాంబయ్య అకాల మరణం తీరని లోటని గ్రామీణ దన్వంతరి వైధ్యుల సంఘం అధ్యక్షుడు డా. సత్యనారాయణ అన్నారు. ఆయన అకాల మరణం తెలుసుకుని వారి ఇంటికి వెల్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాలులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైధ్యులు డా.అజితన కుమార్, డా.భద్రయ్య, డా.రమణాచారి, డా.శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మాణీయ ఫాసిజాన్ని వ్యతిరేకిద్దాం

## పోడుభూముల పట్టాల కోసం పోరాడుదాం

## ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య

**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**

నేటి సమాజంలో హిందుత్వ,బ్రహ్మణీయ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం చెస్తూ పోడుభూముల పట్టాల కోసం పోరాడుదామని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య అన్నారు.ఈ నెల 7,8వ తేదీలల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ప్రగతిశీల మహిళా సంఘం 3వ మహసభలు నిర్వహించగా గురువారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తరతరాలుగా ఆదివాసిలు దోపిడి పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చెశారని, తెలంగాణలో వారు చెస్తున్న పోరాటాలు సమాజానికి మార్గం చూపుతాయని అన్నారు. అడవులను కబ్జాచేసి కార్పోరెట్ సంస్థలకు అప్పగించెందుకు అటవీ హక్కుల చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చెస్తుందన్నారు. రాష్టంలో కేసీఆర్ ప్రభుత్వం పోడుభూములను బలవంతంగా లాక్కుంటూ బడా పారిశ్రామిక వెత్తల కోసం మహిళలపై దాడులు చెస్తున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చెశారు. ఈ కార్యక్రమంలో ఎం.సరళ, నర్సక్క, సుభద్ర, పద్మ, నిర్మల, సుగుణ, కృష్ణవేణి, లక్ష్మి, శారథ పాల్గొన్నారు.






# రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప-గడపకు చేరవేయాలి

అశ్వాపురం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త.



రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు గడప-గడపకు వాల్‌పోస్టర్ల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో యువజన విభాగం మండల అధ్యక్షులు గద్దల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన యువజన విభాగం జనరల్‌బాడీ సమావేశంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మట్టపల్లి సాగర్‌యాదవ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రేగా విజయం తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,గొందిగూడెం ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ,నియోజవర్గ యువజనవిభాగం ఉపాధ్యక్షులు లంకెల రమేష్,ప్రధాన కార్యదర్శి మంగళగిరి రామకృష్ణ,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ నయీామ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు మామిళ్ళ కనీష్ పాల్గొన్నారు.

# సీతారామపురంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

అశ్వాపురం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త.



ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ గుమ్మడి అరుణ ఆధ్వర్యంలో గురువారం సీతారామపురంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు.శిబిరాన్ని సీతారామపురం సర్పంచ్ చాపా ఉమాదేవి ప్రారంభించారు.శిబిరంలో 191రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీచేశారు.ఆయుర్వేద జీవనశైలి,ఆయుర్వేద వైద్య విశిష్టతలను తెలియజేసే కరదీపికలను హాజరైన రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం సుజిత,ఎంఎన్ఓ శ్రీనివాస్,ఎస్ఎన్ఓ జి రాధిక,గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుప్రియ,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళాశాలలో 40వ రోజుకు చేరిన ఉచిత మధ్యాహ్నభోజనం

అశ్వాపురం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త.



నేనుసైతం సోషల్ రెస్పాన్స్‌బిలిటి ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజి అధ్యాపకులు తార ప్రసాద్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం 40వ రోజు మధ్యాహ్న భోజన కార్య క్రమాన్ని ఎస్సై నాగూల్ మీరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారా ప్రసాద్ చేపడుతున్న మధ్యాహ్న భోజనం హర్షనీయమని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ,ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వైద్యాధికారి శిరీశ

కరకగూడెం,ప్రభాతవార్త:



కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శిరీశ సూచించారు.కరకగూడెం మండలం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆమె గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..18 సంత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గం.వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. శిబిరాలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని ప్రజా ప్రతి నిధులను కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట డిఓఎమ్ సీహెచ్ చైతన్య,పిహెచ్‌సీ డా మధు,కంటి వెలుగు వైద్యాధికారి డా.దుర్గానరేష్,కంటివెలుగు కోఆర్డినేటర్ ఎమ్ఓ గొంది వెంకటేశ్వర్లు, ఆప్తాలమిస్టి సంజీవరావు,తధితరులు పాల్గొన్నారు.

# రేగావిష్ణు ట్రస్ట్ వాలీబాల్‌కిట్ల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు మణుగూరు మున్సిపాలిటీలోని పూలమార్కెట్ ఏరియా, రాయిగూడెం ప్రాంతాల యువతకు గురువారం రేగావిష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వాలీబాల్‌కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వేముల లక్ష్మయ్య, బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్, దేగల సంపత్, సోందె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ నుంచి పెరిగిన వేతనాలు అమలు

## -మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:



మణుగూరు మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ నెల నుంచి జీవో ప్రకారం పెరిగిన వేతనాల అమలుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు జారీచేసినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు జీవో ప్రకారం పెరిగిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజుల నుంచి చేస్తున్న నిరవధికసమ్మె విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం న్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఏప్రిల్ నెల నుంచి పెరిగిన వేతనాలు జీవో ప్రకారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# రేగావిష్ణు ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:



మణుగూరు మండలంలోని శ్రీశ్రీనగర్‌కు చెందిన గుండగాని సువర్ణ అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలిసిన ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి సుధారాణి గురువారం రేగావిష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీడి చార్జీలు రద్దుచేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండల కేంద్రంలో సిరిశెట్టి కమలాకర్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ నియోజక వర్గం నాయకులు వట్టం నారాయణ మాట్లాడుతూ.ఉచిత విధ్యుత్ పేరుతో రైతుల నడ్డి విరుస్తూ తెలంగాణ ప్రభుత్వం ఏసీడీ చార్జీల పేరుతో ప్రజలపై మోపిన భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి లేని ఎడల తెలుగుదేశం పార్టీ తరపున ఆంధోళణలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్మక్రమంలో పినపాన నియోజక వర్గ నాయకులు వాసిరెడ్డి చలపతి,తుళ్లూరి ప్రకాష్,పాయం లక్ష్మీనారాయణ,ఆవుదొడ్డి శ్రీను తధితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ప్రవేశాలకై విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏపీవో గౌతమ్‌పోట్రూ

భద్రాచలం, ప్రభాతవార్త :

ఎస్సీ, ఎస్టీ,బీసీ జనరల్ గురుకుల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో 5వ తరగతిలో ప్రవేశానికి గిరిజన బాల, బాలికల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజసిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆ విద్యార్థులను 21వ శతాబ్దపు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవడానికి సిద్ధం చే యుటకు, గిరిజన గురుకుల సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియంలో విద్యనభ్యసించడానికి ఈ పాఠశాలలను నెలకొల్పిందని ఆయన అన్నారు. ఈ పాఠశాలలో ప్రవేశం కోరు అభ్యర్థులు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించాలని, అన్ని వివరాలకు ప్రాస్పెక్ట్ ఇన్ కొరకు హెచ్‌టీటీపీ://టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్.ఏసీ.ఇన్ లేదా హెచ్‌టీటీపీ://టీజీటీడబ్ల్యూ గురుకులం.తెలంగాణ. జీవోవి.ఇన్ లేదా హెచ్‌టీటీపీ://ఎంజేపీ టీబీసీడబ్ల్యూ ఆర్‌ఈఐఎస్.తెలంగాణ.జీవోవి.ఇన్ లేదా హెచ్‌టీటీపీ://టీజీసీఈటీ.సీజీజీ.జీవోవి. ఇన్ వెబ్‌సైట్లను సందర్శించాలని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకొని తేదీ 9 ఫిబ్రవరి 2023 నుండి 06 మార్చి 2023 వరకు ఆన్‌లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చునని, ఒక ఫోన్ నెంబర్‌తో ఒక ధరఖాస్తు మాత్రమే చేయాలని, వేరే వారి ఫోటోలుపెట్టి ధరఖాస్తు చేసినచో అట్టి వారిపై సెక్షన్ 416 ఆఫ్ ఐపీసీ 860 ప్రకారం క్రిమినల్ చర్యలు చేపట్టబడునని, విద్యార్థులు ఎంపికకు పాత జిల్లా ఒక యూనిట్‌గా పరిగణించబడుతుందని, ఇతర సమాచారం కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 180042545678ని లేదా ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న సంబం ధిత జిల్లా ప్రధాన చార్యులను ఉదయం 10.30. నుండి సాయ ంత్రం 5గంటల లోపు ఫోన్‌లో సంప్రదించవచ్చునని ఆయన అన్నారు. 2022 -23 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, విద్యార్థిణి, విద్యార్థులు ఈ సంవత్సరం నాలుగో తరగతి చదువుతు న్నట్లుగా ధృవీకరణ పత్రం అనగా బోనఫైడ్/స్టడీ సర్టిఫికేట్‌ను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గుడ్ మార్నింగ్ మధిర

## -మున్సిపాలిటీలోని 15,16వ వార్డుల్లో పర్యటించిన లింగాల



మధిర, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే బాద్యతతోనే గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ గురువారం తెలిపారు. ఈ సందర్బంగా పట్టణంలోని 15,16వ వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వార్డుల్లో ప్రజలతో ముఖాముఖి సమావేశమైన ఆయన ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందుతున్నాయా...? లేదా అని తెలుసుకున్న ఆయన ఈ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు పారిశుద్ధ్య , త్రాగునీరు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణాలు అంతర్గత రహాదారులుర మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం వలన తొలగించిన రహదారుల మర మ్మత్తులను చేపట్టాలని పలువురు వారి దృష్టికి తీసుకువచ్చారు. అనం తరం లింగాల కమల్ రాజు మాట్లాడుతూ.... రాష్ట్రప్రభుత్వం ముఖ్య మంత్రి కేసీఆర్ మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ క్రమంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి నిధుల కోసం రూ. 30కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మరిన్ని కార్యక్రమాల నిర్వహణకు ఈ నిధులు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంబటి రమాదేవి, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, సానిటరీ ఇన్సిపెక్టర్ ఇద్దండు, టీఆర్ఎస్ నాయకలు కనుమూరు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, కౌన్సిలర్లు మాదవి, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, నాయకులు బోనగిరి నారాయణ, పల్లపోతు ప్రసాదరావు, జేవీ రెడ్డి, బీవీఆర్ కోన జగదీష్, ములకలపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర తహాశీల్దార్ బదిలీ

మధిర, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :



మధిర మండల తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రాళ్ళబండి రాంబాబును బదిలీచేస్తూ జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనను ఖమ్మం కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగం సూరిం టెండెంట్‌గా ఫోస్టింగ్ ఇచ్చారు. ఈయన 8నెలల క్రితం మధిర తహాశీల్దార్‌గా విధుల్లో చేరారు. కాగా మధిరకు ఇప్పటివరకు ఎవ్వరికి పోస్టింగ్ ఇవ్వలేదు.

## సీపీఎం నాయకులు ముందస్తు అరెస్టు

మధిర, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. పేదలందరికి ఇల్లు, ఇండ్లస్థలం, సొంతజాగా ఉన్నవారికి రూ. 5లక్షలు ఇల్లు కట్టుకోవటానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం జరుగుతున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్ళకుండా మధిర టౌన్ నాయకులు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, మధిర టౌన్ కమిటీ సభ్యులు తేలపోలు రాధాకృష్ణ,ఎస్ఎఫఐ జిల్లా కార్యదర్శి వడ్రానపు మధులను అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం తర్వాత వీరిని వదిలివేశారు. ఈ సందర్భంగా శీలం నర్సింహారావు మాట్లాడుతూ.... ప్రభుత్వ అరెస్టులతో ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని, సొంత స్థలాలలో ఇల్లు కట్టుకునే వారికి రూ. 5లక్షలు ఇవ్వాలని సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆలయ నిర్మాణం కోసం రూ.లక్ష విరాళం అందజేత

బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లింగబసవేశ్వర స్వామి దేవాలయ పున నిర్మాణానికి బొడుప్పల్ కు చెందిన బొమ్మక్ శ్రావణ్‌కుమార్ తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.1,00,116లను దేవాలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు గణేష్ యాదవ్‌లకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోరుగంటి ముత్యాలు, కో-ఆప్షన్ సభ్యులు వాకిటి జయందర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల పద్మ బస్వయ్య తదితరులున్నారు.

## ఘనంగా కూరకుల వెంకయ్య వర్ధంతి

బోనకల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ఆళ్ళపాడు కెవిఎం జడ్పీ హైస్కూల్ జరిగిన కూరాకుల వెంకయ్య 19వ వర్ధంతిలో ప్రసంగించి సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ.... వెంకయ్యని స్పూర్తిగా తీసుకొని వారి యొక్క ఆశయాలను విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని క్రమశిక్షణఅలవాటు చేసుకుని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యారుధ్రలంతా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 8న మన స్కూల్ ప్రధాత కూరాకుల నాగభూషణం కృషితో వారి తమ్ముడైన కూరాకుల వెంకయ్య ఆకాలంగా మరణించినందుకు వెంకయ్య మరణంతో వారి పేరున హైస్కూల్ ఏర్పాటు చేసి స్థలం స్థలంతో పాటు బిల్డింగులు ఏర్పాటు చేయించి ప్రతి ఒక్క విద్యార్ధి వెంకయ్యని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలని వెంకయ్య చిన్నతనంలో మంచి అలవాట్లు చదువు పట్ల కృషి పట్టుదల ఉండి ఐఎప్ఎస్ స్థాయికి ఎదిగి విద్యా విధానంలో అనేక మందికి సేవా కార్యక్రమాలు చేశారు. ఆయన ఆకాల మరణం వల్ల ఇంతటితో ఆగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆళ్ళపాడు హైస్కూల్ ఎంచుకొని ఈ విధంగా గ్రామంలో ఉన్నతంగా ఎదిగే విద్యార్థుల కోసం కార్యక్రమాలు చేసుకునేందుకు ఈ స్కూల్ విద్యార్థుల పట్ల మక్కువ చూపుతున్నందుకు నాగభూషణంకి వెంకయ్య 19వ వర్ధంతి సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి విద్యార్ధి వెంకయ్యఇ ఆదర్శంగా తీసుకొని మంచి క్రమశిక్షణ నేర్చుకుని ఉపారధ్యాయులు పట్ల గౌరవం కలిగి అన్ని రంగాలలో ముందుండాలని కూరాకుల వెంకయ్య స్కూలు పేరు నిలబెట్టి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సభాద్యక్షులుగా ప్రదానోపాద్యాయులు ఏ రమేష్, అధ్యక్ష వహించి సభను నిర్వహించారు. అనంతరం పిల్లలకు క్విజ్ క్యాంఫీటీషన్ బండి పుల్లయ్య, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పుష్పవల్లి సరోజిని, సుభాని టీచర్, విద్యార్థులు గ్రామ పెద్దలు జంపాల పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్లాత్ బ్యాగులు అందజేత

తిరుమలగిరి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్ స్క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రంగౌడ్ మాట్లాడుతూ క్లాత్ బ్యాగుల వలన చాలా లాభాలు ఉన్నాయని, ప్లాస్టిక్ బ్యాగుల వలన ఎన్నో నష్టాలు ఉన్నాయన్నారు. ఈ కార వ్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, కృష్ణకుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, పదా మ్రరెడ్డి, లక్ష్మణ్, ఉపాధా ్యయులు పాల్గొన్నారు.




## బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం చేయూత

బోనకల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను గురువారం ఉదయం 8:30గంటల నుండి 9:30 గంటల వరకు సాయంత్రం 5గంటల నుంచి 6గంటల వరకు నిర్వహిస్తున్నందున విద్యార్థులకు అల్పాహారాన్ని అందించుటకు గాను పెద్దలు పారుపల్లి జోగారావు రూ. 6వేలు అలాగే పాఠశాల పూర్వ విద్యార్ధి రావుల వెంకటకృష్ణ వారి నాన్న వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం రూ. 3వేలు అందించి తమ ఉదారాతను చాటుకున్నారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ.... విద్యార్థులందరూ క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్క విద్యార్ధి కృషి చేసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే పాఠశాల ఇన్‌చార్జీ ప్రధాన ఉపాధ్యాయులు సుగ్గుల రామకృష్ణారావు మాట్లాడుతూ.... పెద్దలు అందించే సహాయాన్ని సద్వినియోగించుకొని 100శాతం ఉత్తీర్ణత సాధజంచేందుకు విద్యార్థులు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రామకృష్ణ, సర్పంచ్ జెరిపోతుల రవీంద్ర, గ్రామ పెద్దలు పారుపల్లి నర్సింహారావు, గాలి వెంకన్న, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం 'దివీస్' తోడ్పాటు అభినందనీయం

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పంతంగి సర్పంచు బాతరాజు సత్యం అన్నారు. పంతంగిలోని ప్రభుత్వ జెడ్పీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో గురువారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా డా॥ శశిధర్ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి వారికి సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు టి.బాలరాజు, సంజీవ, దివీస్ ప్రతినిధులు జి. వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులున్నారు. అదే విధంగా కాట్రేవు గ్రామంలో దివీస్ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచు రామకృష్ణ, ఉప సర్పంచు యాదయ్యలు ప్రారంభించగా, పశువైద్య అధికారి డా॥ శ్రావణ్‌కుమార్ ఆద్వర్యంలో వైద్యులు పశువులకు, మేకలు, గొర్రెలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు, పశువైద్య సిబ్బంది తదితరులున్నారు.




# విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంతో ఉన్నత స్థానానికి ఎదగాలి

## - కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

పాఠశాల విద్యార్థులు నిరంతరం కష్టపడి చదువుతూసంపూర్ణ వ్యక్తిత్వ వికాసంతో ఉన్నత స్థానానికి ఎదగాలని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) జిల్లా కమిటీ, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో జిల్లాస్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఉదయం సెషన్‌లో ప్రారంభ సమావేశంలో జిల్లా పరీక్షల అధికారి మాధవరావు పోటీ పరీక్ష ప్రశ్న పత్రాలను ఆవిష్కరించారు. పుఓటీ పరీక్షల నిర్వహణ అనంతరం ముగింపు సమావేశం జరిగింది. ఇంగ్లీష్ భాషతో పాటు అన్ని సబ్జెక్టుల్లో కూడా విషయజ్ఞానం రాణించిన వారు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ అవకాశాలు




సాధిస్తున్నారని అన్నారు. సైబర్ నేరాలు బాగా జరుగుతున్నా ఈ రోజుల్లో జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎల్టా జిల్లా అధ్యక్షుడు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ ఏఎంఓ రాజశేఖర్, ఎల్టా నాయకులు షరీఫ్, కౌసర్ బేగం, వీ కేర్ హాస్పిటల్ చైర్మన్ మహమూద్ పాష, న్యాయ నిర్ణేతలు రమాదేవి, జానకీదేవి, సాల్కు, తావుర్యా, రాంచందర్‌రావు, హరిబాబు, జయదాస్, సునీత, వెంకన్న, ప్రేమ్ కుమార్, మురళీధర్, ప్రశాంత్, సాయిసుజాత పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా అంతరాయంపై సబ్‌స్టేషన్ ముట్టడించిన జడ్పీటీసీ

*ములకలపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండల కేంద్రంలో రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయంపై స్పందిస్తూ జడ్పీటీసీ, టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాంద్ర ప్రభాకర్‌రావు అధ్యక్షతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అప్రకటిత కోతలతో రైతులను అవస్థలు పెడుతుంటే పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని సున్నం ఆరోపించారు. వ్యవసాయ విద్యుత్ కోతల మూలంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, లేదంటో సమస్యను తీవ్రతరం చేసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మీనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి.అంజుమ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్, ఖాదర్‌బాబా, బూరుగుపల్లి పద్మశ్రీ, రామిశెట్టి కోటి, సంతపురి ఈశ్వరయ్య, లావణ్య, కన్నాచారి, ఠాగూర్, సురేష్, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

# తోగ్గూడెంలో హాత్ సే హాత్ జోడో యాత్ర

*ములకలపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ తోగ్గూడెం, చింతగుప్ప గ్రామాల్లో టీపీసీసీ సభ్యులు వగ్గెల పూజ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జూడో యాత్ర గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు జోడో యాత్ర కరపత్రాలను అందించి కాంగ్రెస్ పాలనకు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సున్నం నాగేష్, రమాదేవి, కుర్సం తిరుపతిరావు, మడివి వెంకటేష్, వెల్‌కం లక్ష్మణ్, కారం ముత్యాలు, సున్నం బాద్రిహ్యా, సోడెం అనిల్, మడివి రమేష్, కోవసి దేవ, ఉంగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీఈవో కార్యాలయం ఆవరణలో యూనియన్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంక్షేమానికి పీఆర్‌టీయూ సంఘం విశేషమైన కృషి చేస్తుందని, పీఆర్‌సీ, సీపీఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ ఇప్పించిన ఘనత సంఘానిదేనని, సీఎంను ఒప్పించి ఉపాధ్యాయుల పదోన్నతి, బదిలీల ప్రక్రియను సాధించుకున్నామని, అవసరమైతే ఉద్యమం చేసి రాబోయే కాలంలో మరిన్ని ప్రయోజనాలు సాధించి పెడతామని అన్నారు. వచ్చే ఎన్నికల్లోపు సీపీఎస్ విధానం రద్దు చేసేందుకు , ఆశ్రమ, సింగరేణి సీఆర్‌టీల సమస్యల పరిష్కారానికి, కేజీబీవీ, 317 అన్ని సమస్యలు, గురుకుల బదిలీల ప్రక్రియ చేపట్టేందుకు పీఆర్‌టీయూ సంఘం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తుందని అన్నారు. సీనియర్ నాయకులు కే.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బి.రత్న, టి.మోహన్ బాబు, నర్సయ్య, జి.వెంకటేశ్వర్లు, బి.నాగులు, జహంగీర్ షరీఫ్, రామిరెడ్డి, శంకర్, ఆరీఫ్, కళావతి, కిషన్‌లు పాల్గొన్నారు.

# సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ములకపాడు గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ను దుమ్ముగూడెం మండల రైతాంగం గురువారం ముట్టడించారు. మండలంలోని త్రిఫేస్ విద్యుత్ సరిగా లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని రైతాంగం దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ప్రగల్భాలు పలుకుతుందని, కానీ స్థానికంగా రైతాంగానికి సరైన విద్యుత్ సరఫరా అవ్వట్లేదని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడీఏ వేణుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. త్రిఫేస్ కరెంటును నిర్దిష్టమైన సమయం ప్రకారం అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఏడీఏ ఇచ్చిన హామీ మేరకు సబ్ స్టేషన్ ముట్టడిని విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు యలమంచి శ్రీనుబాబు, యలమంచి వంశీ, ముళ్ళపూడి చిన్నారావు, రావులపల్లి పృధ్వీ, కొడాలి లోకేష్‌బాబు, క్రాప వెంకటేశ్వరరావు,కొల్లి శ్రీను,అనిల్, సురేంద్ర, బొల్లోజు వేణు,తాటిపూడి రమేష్, కారం పుల్లయ్య, నోముల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిబాధిత కుటుంబానికి వితరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన శ్యామల వెంకటేష్ కుటుంబానికి హైద్రాబాద్‌కు చెందిన కొర్సా వెంకటేశ్వరరావు (సివిల్ ఇంజనీర్) రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్యామల వెంకటేష్‌కు తన వంతు ఆర్థిక సహాయం చేశామని, పంచాయతీ పరిధిలోని ఇంటి స్థలం కోసం మరొక్కసారి సహాయాన్ని అందిస్తాననిఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఏటిఏ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరి సవలం వీరస్వామి, ఏఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, తెల్లం నర్సింహారావు, సోందె మల్లుదొర, పొడియం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్‌లో హైయర్‌పై సీఈకి వినతి

*పాల్వంచ, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ మేకల ప్రభాకర్‌రావును కలిసి హైయర్ పెన్షన్‌కు సంబంధించిన వినతి పత్రాన్ని అందించారు. ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు 1.2.2004 నుంచి 31.8.2014 వరకు విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగులందరికీ హైయర్ పెన్షన్ అందించే క్రమంలో విద్యుత్ సంస్థల యాజమాననయం జాయింట్ డిక్లరేషన్ ఫామ్‌ని ఈపీఎఫ్ వారికి అందించాల్సిందిగా కోరారు. 1999 నుంచి 2014 వరకు విధుల్లో చేరిన ప్రతీ ఉద్యోగికి ఈ అవకాశాన్ని కల్పించాల్సిందిగా వినతి పత్రంలో కోరడైంది. ఈ కార్యక్రమంలో ఎండీ సమీర్, నారాయణ, వెంకటేశ్వర్లు, అశోక్‌రెడినడ, సమ్మయ్య, రాందాస్‌లు పాల్గొన్నారు.

# పార్టీని విమర్శిస్తే సహించేది లేదు: మండల అధ్యక్షుడు పొన్నెకంటి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*



ప్రస్తుత వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ 2018 ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏ పార్టీకి సంబంధం లేకుండా పోటీ చేసి గెలిచారని, కానీ బీఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి ప్రస్తుత ఎమ్మెల్యేని గెలిపించడం మీ కష్టార్జితమే అని స్టేట్‌మెంట్ ఇవ్వడం సరికాదని, పార్టీని విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ హెచ్చరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈ పార్టీకి మీరు ద్రోహం తలపెట్టారని మీ మాటల ద్వారానే బహిర్గతం చేసుకున్నారని, ఏ పార్టీ మాండేట్‌తో అయితే మీరు గెలిచి మళ్లీ అదే పార్టీకి వెన్నుపోటు పొడిచిన మీకు ఈ పదతులు అనుభవించడానికి ఏ మాత్రం అర్హత కలిగిన వారు కాదని, మిమ్మల్ని గెలిపించిన ప్రజలు, మీకు రాజకీయ బిక్ష పెట్టిన పార్టీ కార్యకర్తలు మీ వెన్నులో వణుకు పుట్టించే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు. అధికార పార్టీ ఇచ్చిన పదవులతో నాలుగు సంవత్సరాలు ఉండి, ఇప్పుడు పార్టీకి వనయతిరేకంగా చేస్తున్న కార్యకలాపాలు సబబు కాదని, బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేయాలనుకునే వారు తక్షణమే రాజీనామా చేసి పార్టీ నుంచి వెళ్లిపోవాలని అన్నారు. ఈ నెల 15న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, ఎవరూ పాల్గొనవద్దని కోరారు. యల్లంకి సత్య నారాయణ, భూక్యా కళావతి, ఎంపీపీ లావుడ్యా సోనీ, గాదె నిర్మల, ఎదలపల్లి వీరభద్రం, గలిగె సావిత్రి, రోజా, బానోత్ నరసింహారావు, దేవరకొండ కిరణ్, ఎస్కే మైబు, వేల్పుల నరసింహారావు, గుర్రం నవీన్, గాదె కృష్ణయ్య, తాళ్లూరి రామారావులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్సు ఫీజులు రద్దు చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త: ట్రేడ్ లైసెన్సు పేరుతో మున్సిపల్ సిబ్బంది అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజులు రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ ట్రేడ్ లైసెన్సు పేరుతో నోటీసులు ఇస్తున్నారని, గత సంవత్సరం షాపులు ఏర్పాటు చేసుకున్న వారు కూడా 2019 నుంచి డబ్బులు కట్టాలని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రతీ షాపుకు హరితనిధి కింద సంవత్సరానికి వంద కట్టాలనడం ఏంటని ప్రశ్నించారు. గతంలో కట్టిన వారికి కూడా కట్టలేదని నోటీసులు జారీ చేశారని మా దృష్టికివచ్చిందని తెలిపారు. బస్తీలో చిన్న చిన్న దుకాణాలు పెట్టుకున్న వారికి కూడా నోటీసులు ఇస్తున్నారని, ఒకవైపు వందల కోట్ల నిధులు తీసుకొవచ్చని ప్రకటనలు ఇస్తూ ఇంకోవైపు వేలకు వేలు వసూలు చేయడం సరైంది కాదని ఈ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. సాయి, నాగుల రవికుమార్, ఆట శ్రీకాంత్, రాంబాబు, సరోజ, లక్ష్మీలు పాల్గొన్నారు.




# తెలంగాణనగర్‌లో విద్యుత్ మీటర్లు ఏర్పాటు

పాల్వంచ, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త: స్థానిక పాల్వంచలోని 817/1 ప్రభుత్వ భూమిలో పేదలు 12 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న తెలంగాణ నగర్‌కు మౌలిక సదుపాయాలు నిలిపివేయాలని ఒక కబ్జాకోరు కేసు వెయ్యగా తెలంగాణ నగర్‌కు విదునయత్, మంచినీటి సదుపాయాలను గతంలో స్థానిక అధికారులు నిలిపివేశారు. అధికారికంగా తెలంగాణనగర్ ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో ప్రజలు హైకోర్టులో ప్రముఖ న్యాయవాది కరుణాకర్‌రెడ్డి సహాయంతో హైకోర్టులో కేసులకు ప్రతీ కేసులు పెట్టగా కేసుల్లో తెలంగాణ నగర్ తరఫున గెలిచినా విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో అధికారులపై సీసీ1784/2022 కోర్టు ధిక్కరణ కేసు వెయ్యడంతో దిగి వచ్చిన అధికారులు ఎట్టకేలకు తెలంగాణ నగర్‌లో తొలి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేశారు. మిగిలిన వారందరికీ విద్యుత్ అధికారులు తెలిపిన ఎస్టిమేట్ డబ్బులు కడితే త్వరలోనే అందరికీ మీటర్లు ఇస్తామన్న అధికారులు తెలంగాణ నగర్ ప్రజలు విద్యుత్ కోసం చేసిన పోరాటంలో మీ వంతు మాకు సహాయం చేసినం దుకు తెలంగాణ నగర్ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాగశిరోమణికి ఘన నివాళులు అర్పించిన పొంగులేటి

చంద్రుగొండ, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:



మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్నిహితుడు అయిన సారేపల్లి శేఖర్ సతీమణి నాగశిరోమణి గత కొన్ని నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. గురువారం నాడు ఆమె అంతిమయాత్రలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శేఖర్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాసాని ఐలయ్య, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బొజ్జ నాయక్‌లు ఉన్నారు.

## రైతుసంఘం ఆధ్వర్యంలో జరిగే నిరసనలను జయప్రదం చేయండి

చంద్రుగొండ, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:



తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే రైతు వ్యతిరేక బడ్జెట్‌కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. బడ్జెట్‌లో ఎరువులు సబ్సిడీ రూ.50 వేల కోట్లు తగ్గించడం, వ్యవసాయ పరిశోధనలకు నిధులు కేటాయించకపోవడం, కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా మూసివేయాలనే ఆలోచనతో కేంద్ర బడ్జెట్‌లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించారని, సీసీఐ ద్వారా పత్తి ధర క్వింటాకు రూ.12 వేలు నిర్ణయించి కొనుగోలు చేయాలని కోరారు. వ్యవసాయ పరిశోధనలకు నిధులు లేకపోతే విదేశీ విత్తనాలు విదేశీ టెక్నాలజీపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చి అధిక ధరలకు కంపెనీలు విక్రయం చేసే పరిస్థితి వచ్చిందని, రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. గత సంవత్సరం బడ్జెట్ కంటే ఎరువులకు 50 వేల కోట్లు కోత విధించడం వల్ల రసాయన ఎరువులు ధరలు రైతులకు అందుబాటులో ఉండవని, ఎరువులు అందుబాటులో లేక ఉత్పత్తులు గణనీయంగా పడిపోయి వ్యవసాయం గిట్టుబాటుకాకపోతే కార్పొరేట్ వ్యవసాయాన్ని రైతులు వనయవసాయ క్షేత్రాల్లోకి చొప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

## అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ హైదరాబాద్ ఆధ్వర్యంలో వచ్చేనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాంఘిక, ఆర్థిక సాధికారత రంగాల్లో అసాధారణ పరిస్థితుల్లో విశేష కృషి చేసిన మహిళలకు రాష్ట్ర అవార్డులతో సత్కరించడం కోసం నామినేషన్లు, దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా తెలిపారు. సంబంధిత పూర్తి వివరాలను మెయిల్‌కు పంపించాలని, లేదా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయానికి, లేదా జిల్లా కార్యాలయంలో ఈ నెల 20వ తేదీలోపు సమర్పించాలని కోరారు.

## క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి అనుమతి కోసం జీఎంను కలిసిన రజాక్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త: కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ - గౌతంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో యువత అభిలాష్ క్రికెట్ టోర్నమెంట్ కమిటీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం జక్కం రమేష్‌ను కలిశారు. జీఎం సానుకూలంగా స్పందించారని, ఈ నెల 12 నుంచి పది రోజుల పాటు టోర్నమెంట్ జరిగేందుకు అనుమతి ఇచ్చారని అన్నారు.

యువత వారే స్వయంగా ఈ టోర్నమెంట్ నిర్వహించుకోవాలని సంప్రదించడం సంతోషంగా ఉందని, క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. అనుమతి ఇచ్చిన జీఎంకు, అనుమతులు ఇప్పించిన రజాక్‌కు టోర్నమెంట్ సభ్యులు తరుణ్ కుమార్, మహేష్, నిశాంత్, సుహేల్, జగదీష్, ప్రేమ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



## కంపోస్టు ఎరువుతో పంచాయతీకి ఆదాయం

చుంచుపల్లి, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త: ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ షెడ్డుకు తరలించి అక్కడ తరలించి తడి, పొడి చెత్తలను వేరు చేసి తయారు చేసిన కంపోస్టు ఎరువుతో పంచాయతీకి ఆదాయం లభిస్తుందని సర్పంచ్ ఆంగోత్ మోతి అన్నారు. మండలంలోని త్రీ ఇంక్లైన్ పంచాయతీలో కలెక్టర్ ఆదేశానుసారం ప్రతీ రోజు ఇంటింటికి తిరిగి సేకరించిన చెత్తను డంపింగ్ షెడ్డుకు తరలించి అక్కడ తడి, పొడి చెత్తలను వేరుచేసి తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టును సంప్రదాయ పద్ధతిలో తయారు చేసినట్లు చెప్పారు. ఈ ఎరువును గ్రామ రైతులకు, ప్రజలకు విక్రయించడం జరిగిందన్నారు. మొత్తం 50 కేజీల వరకు ఎరువును సర్పంచ్ ఆంగోత్ మోతి, గ్రామ ఉప సర్పంచ్ గుళ్ల ఈశ్వరరావు, వార్డు సభ్యుడు భూక్యా హీరాలాల్ అధ్యక్షతన వీటిని విక్రయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 600 కేజీల వర్మీకంపోస్టును రైతులకు విక్రయించినట్లు చెప్పారు.

# ఎన్‌కేనగర్ పంచాయతీలో కంటి వెలుగు శిబిరం

చుంచుపల్లి, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త: మండలంలోని ఎన్‌కేనగర్ బాదావత్ తండా పంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ బాదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ బాదావత్ సుగుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఈ నెల 11 నుంచి టీసీసీ పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ)కు సంబంధించిన లోయర్, హయ్యర్ డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ పరీక్షలు ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయని డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి ఉన్నత పాఠశాల, చుంచుపల్లి హైస్కూల్, బాబూక్యాంప్ హైస్కూల్‌లో మొత్తం 442 మంది అభ్యర్థులు పాల్గొంటారని చెప్పారు. మరింత సమాచారం కోసం 9989027943 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.




## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**-మూరుమూల ప్రాంత ప్రజలకు కంటివెలుగు పథకంపై వైద్యులు అవగాహన కల్పించాలి**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



భద్రాచలం, (ప్రభాతవార్త) : ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని గురువారం ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు సందర్శించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ప్రతి మనిషికి ప్రతి రోజూ ఏ పనులు చేయాలన్నా సరైన దృష్టి పెట్టాలంటే కంటి చూపు కరెక్టుగా ఉన్నప్పుడే ఏ పని అయినా చేయగలుగుతామని, అందుకు కనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రతి ఒక్కరు కండ్ల పరీక్ష చేయించుకుని దృష్టి లోపంపైనా ఉంటే దానికి సంబంధించిన మందులు వాడి కళ్ళజోళ్ళు ప్రతి రోజువేసుకుంటే కండ్లకు సంబంధించిన పాయింట్లు త్వరగా తగ్గిపోయి కళ్లజోళ్ళు ధరించాల్సిన అవసరం కూడా ఉండదని అన్నారు. ఆహార నియమాలు ఖచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా ఆకుకూరలు, చిరుధాన్యాలు ప్రతి రోజు క్రమం తప్పకుండా తీసుకుంటే ఎటువంటి దృష్టిలోపంఉండదని, అందుకు తగినట్లు ఆదివాసీ గ్రామాల్లో పనిచేయుచున్న వైద్యసిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గిరిజనులకు, ఆహార నియమాల గురించి వారికి తెలియజేయాలని అన్నారు. అనంతరం కంటి వెలుగుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి కంటి వెలుగు కేంద్రాల గురించి గ్రామాలలో విరివిగా ప్రచారం చేయించాలని, కంటి వెలుగు కేంద్రాలకు జనం వచ్చేలా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ జరుగుతున్న కేంద్రంలోఎంతమంది కండ్లపరీక్ష చేయించుకున్నారని డీఎం అండ్ హెచ్‌వో అడిగి తెలుసుకున్నారు. ఐటిడిఏ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఇంటి ఇంటికి తిరిగి ఈ కేంద్రం గురించి తెలియజేసి అందరికి కండ్ల పరీక్షలు చేయించాలని తెలుపుతూ, ఆర్థిక స్థోమత లేని నిరుపేదలైన గిరిజనులకు ఇటువంటి కండ్ల పరీక్షల గురించి తెలియదని, వారికి పూర్తి స్థాయిలో తెలియజేసి కంటి పరీక్షలు చేసి సరైన మందులు, ప్రతి రోజు తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలియజేసి, కళ్లజోళ్ళు అందించాలని, ప్రభుత్వం మన జిల్లా ఇచ్చిన కంటి పరీక్షల యొక్క ప్రగతి కంటే ఎక్కువ శాతం ప్రగతి సాధించేలా వైద్యసిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కంటి వెలుగు కేంద్రాలకు ప్రజలు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం కంటి వెలుగు కేంద్రంలోని కరపత్రాలను కళ్ళజోళ్ళను పరిశీలించి, కంటి పరీక్ష చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళుఅందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా డిఎం అండ్ హెచ్‌వో శిరీష, కేంద్రం ఇంచార్జ్ వినయ్, పీఎంవో వినయ్‌కుమార్, హెచ్‌వీ సంధ్యావాణి, ఏఎన్ఎంలు నాగమణి, విజయలక్ష్మీ, డీఈవోయాకుబ్‌రెడ్డి, ఆశావర్కర్లు రమాదేవీ, పార్వతి, మలేరియా హెచ్‌ఈవో కృష్ణయ్య, దుర్గయ్య, ఏడీఎం హెచ్‌వో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ జాతరలో విశిష్ట పూజలు

**-జాతర నాలుగవ రోజు**

**అమ్మవారిని దర్శించుకున్నభక్తజనం**



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : దుమ్ముగూడెంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర నాలుగవ రోజు గురువారం అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ నెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను ఆలయ కమిటీ నిర్వహిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి అమ్మవారి జాతరను అంగరంగవైభవంగా 9 రోజుల పాటు ప్రతి రోజు అమ్మవారి ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం వెంకటాపురం వాస్తవ్యులు రాచూరి సత్యవతి వారి కుటుంబసభ్యులు దుమ్ముగూడెం వాస్తవ్యులు యాదిరెడ్డి నర్సింహారావు, లక్ష్మి దంపతులు, కుటుంబసభ్యులు, విజయవాడ వాస్తవ్యులు బోకంటి ప్రసాదరావు, సరిత దంపతులు, వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రాలు పూలమాలలతో అమ్మవారిని మూడు పూటల అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయం ప్రాంగణంలోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. 4వ రోజు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా తనుకు వారు నిర్వహించిన సినీ డ్యాన్స్ హంగామా ప్రేక్షకులను అలరించింది. ఇదిలా ఉండగా జాతర 5వ రోజు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వారిచే సతీష్ సినీ ఆర్కెస్ట్రా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు అధిక సంఖ్యలో జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకోవాలని ఆయన కమిటీ ఛైర్మన్ ముక్కా గణేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బ్యాక్లాగ్‌ఖాళీల భర్తీకై విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం



భద్రాచలం, (ప్రభాతవార్త) : 2023 -2024 విద్యా సంవత్సరానికి 6,7,8వ తరగతులలో లభించే బ్యాక్లాగ్‌ఖాళీల (బీఎల్‌వీ)లను భర్తీ చేయుటకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల (బాలురు)లకు ఖమ్మం నుండి 8వ తరగతిలో మాత్రమే రెగ్యులర్ ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరతున్నట్లు, దానికి సంబంధించిన పూర్తి వివరాలు ప్రాస్పెక్టస్‌లో అందుబాటులోఉన్నాయని అన్నారు. అర్హత గల విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడునని, టీఎస్ఆర్‌ఈఐఎస్ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టీఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్.ఏసీ.ఇన్ లేదా టిటిడబ్ల్యుఆర్ఈఐఎస్ వెబ్‌సైట్ టీజీటీడబ్ల్యుగురుకులం.తెలంగాణ.జీవోవి.ఇన్ ద్వారా ఈ నెల 9 నుండి మార్చి 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లలోదరఖాస్తులు చేసుకోవచ్చునని తెలియజేశారు.ఈ ప్రవేశాల కొరకు తెలంగాణ అంతట సూచించబడిన కేంద్రాలలో 16 ఏప్రిల్ 2023 ఆదివారం నాడు ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని, ఈ యొక్కపాఠశాలలో ఖాళీల వివరాలు, దానికి సంబంధించిన సమాచారంపైన చూపబడిన వెబ్‌సైట్‌లో చూసుకొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు.

## ఈ నెల 13న ఉచిత నేత్ర వైద్యశిబిరం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) : భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు ఎదురుగా గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీ విజన్ ఐ ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత నేత్రవైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్‌పెన్షనర్స్ భద్రాచలం అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేత్రవైద్యశిబిరాన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు, కోల్‌మైన్ పెన్షనర్స్, హెల్త్‌కార్డ్ కలిగిన వారందరు అర్హులని, పరీక్షల అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రికి వారి వాహనంలోనే వరంగల్ తీసుకుని వెళ్ళి ఆపరేషన్‌చేసి తిరిగిన కార్యాలయం వద్ద దింపుతారని, వీరికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా హెల్త్‌కార్డులు తీసుకురావాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, నాళం నాగేశ్వరరావు, సుబ్బయ్యచౌదరి, శివప్రసాద్, కిషన్‌రావు, బదరినాథ్, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్నర్ మీటింగులను ప్రజలు ఆదరించాలి : బీజేపీ



భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) : భద్రాచలం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ స్థాయి పోరూ కమిటీ సమావేశం గురువారం స్థానిక వెంకటేశ్వర విలాస్‌లో జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ పాలక్ యాపా సీతయ్య మాట్లాడుతూ .. ఈ నెల 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 1100 శక్తి కేంద్రాల్లో కార్నర్ మీటింగ్‌లు జరుగుతాయని, భద్రాచలం నియోజకవర్గంలో కూడా 59 శక్తి కేంద్రాల్లో కార్నర్ మీటింగులు సభలు జరుగుతాయని అన్నారు. ప్రజాగోష బిజేపీ భరోసా కల్పిస్తూ నియంతృత్వ టీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వంపై బిజేపీ పోరాటం చేస్తుందని, పోరాటానికి ప్రజల మద్దతు ఇవ్వాలని అన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, నియోజకవర్గ కన్వీనర్ త్రినాధరావు, కో.కన్వీనర్‌క్రాంతిబాబు, భద్రాచలం మండల అధ్యక్షులు రామ్మోహన్‌రావు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు శేఖర్, చర్ల మండల అధ్యక్షులు కన్నయ్య, వాజేడు మండల అధ్యక్షులు కిషోర్, వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న,ఉపాధ్యక్షుడు సుదర్శన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జయరాజు, నియోజకవర్గ మీడియా కన్వీనర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి స్వరసంగమం ఘంటసాల స్వరమాధురి పాటల సందడి కరపత్రాల ఆవిష్కరణ




భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) : భద్రాచలం పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపెన్షనర్స్ భవన్ నందు గురువారం భద్రాద్రి స్వర సంగమం వారి ఘంటసాల స్వరమాధురిపాటల సందడి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం పెన్షనర్స్ భవనం నందు ఈ నెల 11వ తేదీ అనగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడునని, కావున స్థానిక గాయకులు ఘంటసాల మధురమైన పాటలు పాడుతారని, ఈ కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచల సర్వ సంఘం అధ్యక్షులు చలం మాట్లాడుతూ .. స్థానిక గాయనీ గాయకులు పెద్ద మొత్తంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.భూపతిరావు, చందు, బీ.వెంకటరెడ్డి, భూషన్‌రావు, టి.దుర్గాచారి, తులసీదాస్, విజయ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## డా.తెల్లం వెంకట్రావును పరామర్శించిన దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ బృందం



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావును దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ గురువారం భద్రాచలంలో పరామర్శించింది. పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకుని పార్టీకి సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ బూడపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ మడకం రామారావు, కాలువ పూర్ణయ్య, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్ , కొత్త మల్లేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ పరిశీలన

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

ఖమ్మం వీడీయోస్ కాలనీ నందు నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్బంగా ఆయా దుకాణదారులతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడతూ... అన్ని సదుపాయలు ఒకే వద్ద ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్‌కి ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, త్రాగునీరు, విద్యుత్ ఏర్పాట్లకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే మార్కెట్‌ను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా లాంఛనంగా



ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాలకు అండగా రేగా విష్ణు మెమోరియల్‌చారిటబుల్ ట్రస్ట్

పినపాక, ప్రభాతవార్త :

రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఎంతోమంది బాధిత కుటుంబాలకు అండగాఉంటూ విద్య వైద్య, ఆర్థిక సహాయాలు అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సతీమణి రాధారాణి మండల పరిధిలోని జానంపేట గ్రామపంచాయతీలో పలు గ్రామాలలో గురువారం విస్తృతంగా పర్యటించారు. కొన్ని రోజుల నుండి అనేక కారణలతో మరణించిన మృతుల కుటుంబసభ్యులను స్వయంగా కలిసి ఆర్థిక సహాయంతో పాటు బియ్యం అందజేశారు. ఇనపాల విజయ్‌కుమార్ (22), యర్రంశెట్టి రాధ (60), కోట్ర శివ (27)లు పలు నూనేమంతలశ్రీను (40), చింత వెంకటేశ్వర్లు (37) పలు కారణాల చేత మృతిచెంది వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి 25 కేజీల బియ్యంతో 5000 రూపాయలు నగదును అందజేశారు. సొసైటీ చైర్మన్ రవిశేఖర్‌వర్మ బంధువులు జంపన వెంకటఅప్పల నరసింహారాజు అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. అదేవిధంగా పొత్తూరు శ్రీనివాస్‌రాజు ఇటీవల గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే రేగా సతీమణి మాట్లాడుతూ .. ప్రజలు ఎలాంటి ఆర్థిక, ఇతర కారణాలు చేత ఇబ్బందులు పడుతున్న వారికి భరోసా కల్పిస్తూ అండగా ఉంటామని వారికి సహాయం చేయడానికి రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాడిషా మహేష్, ఎంపీటీసీ పొలిశెట్టి హరీష్, ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవిశేఖర్‌శర్మ, సొసైటీ డైరెక్టర్ పొనుగోటి కామేశ్వరరావు, ఉపసర్పంచ్ రాయల సత్యనారాయణ, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు గాండ్ల అశోక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండం దామెదర్,పార్టీ నాయకులు సూరినేని ధర్మయ్య, వినయ్, శ్రీనివాసరావు, శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు మున్సిపల్ కార్మికులకు పెరిగిన వేతనాలు వెంటనే చెల్లించాలి

## జి రామయ్య డిమాండ్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో 60మంది కార్మికులు నిత్యం ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న మున్సిపల్ కార్మికులకు 2021 జూన్ 20న పెంచిన వేతనాలను చెల్లించాలని గత 5రోజుల నుంచి చేస్తున్న సమ్మెకు తెలంగాన ప్రగతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయు అనుభంధం) రాష్ట్ర అధ్యక్షులు జి రామయ్య సంపూర్ణ మద్దతు తెలిపారు. గురువారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో జి రామయ్య మాట్లాడుతూ.... చాలీచాలని నవేతనాలతో బ్రతుకులు వెల్లదీస్తున్న మున్సిపల్ కార్మికులకు పెంచిన పీఆర్సీని ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రతి నెల వచ్చే జీతం కూడా 3నెలల నుండి రాక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే జీతాలు ఇవ్వమంటే ఇవ్వకుండా కార్మికులను రోడ్లపాలు చేశరని జీ రామయ్య ఆరోపించారు. నిత్యం ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతుంటే కార్మికుల జీతాలు సకాలంలో ఇవ్వకుండా అదికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని, అధికారులు నిర్లక్ష్య వైఖరి




వాళ్ళని ఈ సంఘ కారణమని ఆయన అన్నారు. గత 5రోజుల నుండి మణుగూరు పట్టణంలో మున్సిపల్ కార్మికులు 60మంది విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అఇన్న మున్సిపాలిటీలో 60జీవో, అమలు చేస్తుంటే మణుగూరు మున్సిపాలిటీ అదికారులు మాత్రం 60జీవోను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని వారు ఆరోపించారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని మణుగూరు మున్సిపల్ కార్మికులకు వెంటనే జీతాలు 60జీవో ప్రకారం వారి ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని వారు కోరారు. లేనియెడల వారికి మద్దతుగా ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అనేక మున్సిపాలిటీలో 2021జూన్‌లో 30శాతం పీఆర్సీని అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రతిర్శస్తున్నారని వారు ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో 30శాతం పీఆర్సీని చెల్లిస్తుంటే మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ కార్మికుల యొక్క జీతాలతో ఆటలాడుతున్నారని వారు విమర్శించారు. కావున ఇప్పటికైన మణుగూరు మున్సిపల్ కార్మికుల సమ్మె వలన ఎక్కడ చెత్త అక్కడ ఉండటం వలన ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బందిగా ఉంటుంది. అయినా ప్రజలు సహకరించి కార్మికుల సమ్మెకు సహాయ సహాకారాలు అందించాలని వారు చేస్తున్న పోరాటానికి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని జీతాలు చెల్లించేవరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని జి రామయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్టీయు నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జెట్టి గురవయ్య, ఉపాద్యక్షులు జి నారాయణ, వెంకట్, నారాయణ, వీరబాబు, నగర ప్రధాన కార్యదర్శి దున్న గురవయ్య, గడ్డం వెంకన్న, పుల్లయ్య, రాధమ్మ, కాంతమ్మో తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగనులకు నిర్దిష్టమైన ప్రణాళికలు సత్వరమే తయారు చేయాలి

- మ్యాన్‌పవర్, యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి
- సమిష్టికృషితో సంస్థ ప్రతిష్టను నిలబెట్టాలి
- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్లు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:

సత్వరంగా కొత్తగనులకు సంబంధించిన నిర్ధిష్టమైన ప్రణాళికలు తయారుచేసుకోవాలని, వార్షిక లక్ష్యం 116లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎన్‌వీకే.శ్రీనివాస్, డైరెక్టర్(ఫైనాన్స్ అండ్ పా) ఎన్.బలరామ్, డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. మణుగూరు ఏరియాలో గురువారం వారు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత కొండాపురం భూగర్భగనిని సందర్శించి పరిశీలించారు. అనంతరం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మ్యాన్‌పవర్, యాంత్రికశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, సంస్థ నిర్ధేశించిన వార్షికలక్ష్యాన్ని



అధిగమించాలన్నారు. సమిష్టికృషితో సంస్థను ప్రతిష్టను నిలబెట్టా లన్నారు. విద్యుత్ సంస్థలకు ఎక్కువబొగ్గును పరఫరాచేస్తూనే ఇతర ఆధారిత పరిశ్రమలకు కూడా డిమాండ్‌కు తగ్గట్లుగా కోల్ ట్రాన్స్‌పోర్ట్ చేయాలన్నారు. పనిప్రదేశాల్లో పూర్తిస్థాయిలో రక్షణకు ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలన్నారు. ఆయా గనుల వద్ద లోడైన బొగ్గు లారీలు సరైన మార్గంలో నిర్ధేశిత స్థానాలకు చేరేలా తగుచర్యలు చేపట్టాలన్నారు. 2023 ఉత్పత్తి లక్ష్యమైన 116లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని సాధించేందుకు అందరూ కృషిచేయాలన్నారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో 42వేల నుంచి 45వేల టన్నుల బొగ్గును డిస్పాచ్ చేయాలని, ప్రతిరోజు 3.20లక్షల క్యూబిక్ మీటర్లు ఓబీ వెలికితీయాలన్నారు. ప్రైవేటు కంపెనీల పనితీరుపై ఆయాగనుల అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పనిగంటలను 13.5గంటల నుంచి 16గంటల వరకు పెంచడం ద్వారా లక్ష్యాలను సులువుగా సాధించవచ్చునన్నారు. యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చొరవచూపుతుందన్నారు. కార్పోరేట్ ఆస్పత్రులకు ధీటుగా వైద్యసేవలు అందించడానికి యాజమాన్యం తగినన్ని నిధులు అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మణుగూరుకు విచ్చేసిన నూతన డైరెక్టర్లను ఏరియా అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎం(సీపీఅండ్‌పీ) కార్పోరేట్ సీహెచ్. నర్సింహారావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(కేపీయూజీ) జి.నాగేశ్వర రావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, పీకేఓసీ, మణుగూరు ఓసీ పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకటరావు, డీజీఎం(కేసీహెచ్‌పీ) సురేష్, డీజీఎం(క్వాలిటీ) వెంగళరావు, డీవైసీఎంవో మేరీకుమారి, ఏరియా అధికారులు రాముడు, వీరభద్రుడు, శ్రీనివాస్, అనురాధ, మధుబాబు, జే.శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఎండీ.మదార్‌సాహెబ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులకూ ప్రాధాన్యత కల్పించాలి

ఖమ్మం ప్రభాతవార్త :

జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ఇవ్వడంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభినందనీయుడని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్న ఘనత పువ్వాడకే దక్కిందన్నారు. గురువారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) అనుబంధ డెస్క్ జర్నలిస్ట్ మహాసభ జరిగింది. ఈ మహాసభలో వివిధ తెలుగు పత్రికలో పనిచేస్తున్న డెస్క్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సభలో హామీని ఇప్పించిన నెల రోజుల్లోనే స్థలాల కేటాయింపు చేస్తున్న మంత్రి పువ్వాడకు జర్నలిస్టుల తరుపున అభినందనలు తెలిపారు. స్థలాలు, జర్నలిస్టుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ నామ నాగేశ్వరరావులకు జర్నలిస్టులు రుణపడి ఉన్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టుల నుంచి పత్రిక సంపాదకుల వరకు అందరూ జర్నలిస్టులేనని, వారు చేసే పనులను బట్టి వివిధ రకాలుగా పిలుస్తున్నారని అన్నారు., డెస్క్ జర్నలిస్టులు కూడా ఇదే కోవకు చెందుతారని అన్నారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో సేకరించిన వార్తను డెస్క్ జర్నలిస్టులు అందంగా మలిఇచి



ప్రజలకు మంచి సమాచారం అందించడంలో డెస్క్ జర్నలిస్టుల పాత్ర అమోఘం అన్నారు. అలాంటి ప్రాధాన్యత పాత్ర పోషిస్తున్న డెస్క్ జర్నలిస్టులు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హులేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు కాదని ఓ సంఘం అడ్డుకుంటే తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులను ఏకం చేసి అక్రిడేషన్‌లు ఇప్పించడానికి రాష్ట్ర మీడియా చైర్మన్ అల్లం నారాయణ కృషి చేశారన్నారు. ఆయన ప్రభుత్వంలో కోట్లాడి మరీ డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్‌లు కల్పించారన్నారు. అదే హక్కుతో స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను డెస్క్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలన్నారు. జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇచ్చేంత వరకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఓటరు కార్డు ఉన్న ప్రతి ఓటరుకు ఓటేసే హక్కు కల్పించినట్లు అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలం, ఇతర సంక్షేమ పథకాలను వర్తింపచేయాలన్నారు. డెస్క్ జర్నలిస్టులకు స్థలాల కేటాయింపుపై మంత్రి పువ్వాడ స్పష్టమైన అవగాహనతో ఉన్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదినారాయణ అన్నారు. నగరంలో పనిచేస్తున్న అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలం ఇవ్వాలన్న కృతనిశ్చయంతో మంత్రి పువ్వాడ ఉన్నారన్నారు. జర్నలిస్టులు కూడా సంయమనం పాటించాలని కోరారు.

**నూతన అధ్యక్షునిగా ప్రతాపురం శ్రీనివాస్ :** టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) అనుబంధ జర్నలిస్టు నూతన అధ్యక్షునిగా ప్రూతాపురం శ్రీనివాస్ (సాక్షి) ఎన్నికయ్యఆరు. గౌరవ అధ్యక్షునిగా ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శిగా బొమ్మగాని వంశీ (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షునిగా కొమ్మినేని ప్రసాద్ (ఆంధ్రప్రభ), వడ్లకోట రతన్ (నమస్తే తెలంగాణ), కోశాధికారిగా వీసరి అంజయ్య (నవ తెలంగాణ), సహాయ కార్యదర్శిగా మర్రి వెంకట్ ( వార్త), కేతిరెడ్డి అచ్చిరెడ్డి (సాక్షి), ఈసీ మెంబర్లుగా బి. వెంకట్ (నవ తెలంగాణ), జి. కేశన్‌కుమార్ (సాక్షి), ఎస్. శ్రీధర్ (నమస్తే తెలంగాణ), పెదమల్ల నర్సింహారావు (ఆంధ్రప్రభ), శివ నాగరాజు (వార్త) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ మహాసభలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి, డెస్క్ జర్నలిస్టులు ప్రతాపురం శ్రీనివాస్, ఎస్. శ్రీధర్, వీసరి అంజయ్య, టీయూడబ్ల్యూజే నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడయా నగర అధ్యక్షులు జగదీష్, గోపి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, చక్రి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయండి

పర్వతగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ పర్వతగిరి మండల అధ్యక్షులు నకిరకంటి రామచందర్ అధ్యఓతన పాయదాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు 51వ జీవో వచ్చిన తర్వాత మల్టీపర్పస్ వర్కర్ విధానం పేరుతో కట్టు బానిసలుగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పని గంటల నిమిత్తం లేకుండా నిర్విరామంగా పనిచేయించుకుంటూ ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనాలు నోచుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని ఇచ్చే వేతనాలు కూడా నాలుగు నెలల నుండి ఆరు నెలల వరకు బకాయి పడ్డాయని బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో అన్ని




తరగతులు ఉద్యోగులకు వేనాలు పెంచి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు పెంచుకోవడం దారుణమని పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12 నుండి 28 వరకు పాలకుర్తి నుంచి పట్నం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఈ పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కనీస వేతనం 26వేలు అమలు చేయాలని 51వ జీవో సవరణ చేయాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు మున్సిపల్ కార్మికుల వారికి ఇచ్చే విధంగా వేతనాలు చెల్లించాలని, కారోబార్ బిల్‌కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, 2/94 యాక్టును రద్దు చేయాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎస్, ఈఎస్ఐ బీమా సౌకర్యాలు అమలు చేయాలని, పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని దళితబంధు పథకాన్ని అమలు చేయాలని కోరుతూ జరిగే పాదయాత్ర ఈ నెల 12న పాలకుర్తిలో ప్రారంభమయ్యే సభలో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీ కార్మికులందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు చెలకలపల్లి వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు సత్యం, కమిటీ సభ్యులు పసునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సాంఘీక శాస్త్ర పరీక్షపై అవగాహన

పర్వతగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల పర్వతగిరి విద్యార్థులకు సాంఘీక శాస్త్ర పరీక్షలో ఉత్తమగ్రేడ్ సాధించుటకు మారినటువంటి మోడల్ పేపర్‌పై పూర్తి అవగాహన కీలక అంశాలపై వివరణ అందించారు. గాను శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ అడెపు రవీందర్ డీఈవో వాసంతి అనుమతితో ఒక రోజు ఎక్స్‌టెన్షన్ క్లాస్ నిర్వహించడం జరిగింది. ఉదయం 9.30 నుండి సాయంత్రం వరకు 8 పిరియడ్స్‌లో 21 పాఠాలకు సంబంధించిన కీలక



అంశాలపై వివరణ ఇవ్వడమే కాకుండా 15 సెకండ్లతో భారతదేశ పటం, 30 సెకండ్లలో ప్రపంచపటం గీయడం ఎలాగాట నేర్పించడం జరిగింది. విద్యాప్రమాణాలకు అనుగుణంగా జవాబురాయడం వివరించిన తీరు విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొండి

పినపాక, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ .. మారుమూల గ్రామాలకు సైతం ఉచితంగా కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో వైద్య శిభిరాలను నిర్వహింఇ ప్రతి ఒక్కరికి నేత్ర పరీక్షలు చేయడమే కాకుండా అవసరం అయిన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుతారి సుశీల, ఎంపీటీసీ కాయం శేఖర్, ఉపసర్పంచ్ రమాదేవీ, జానంపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శృతి, నాగరాజు, నరసింహారావు, నరేష్, ఉండం బాబురావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

పరకాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామాలైన సీతారంపురం, రాజీపేట గ్రామంలోని కనుకుంట్ల సురేష్ కుమారుడు కనుకుంట్ల ప్రసన్నకుమార్, రాజీపేటకు చెందిన చిలువేరు రవీందర్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల యువసేన నాయకులు బాదరాగాని రాకేష్, మటికే శ్రీనివాస్, లెంకాల శ్రీనివాస్‌రెడ్డి, లాండె రాజు, దుంపెటి నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి పాల్గొన్నారు.

**ఉద్యమకారుడిని పరామర్శించిన నాగుర్ల**

పరకాల మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉద్యమకారుడు బైరి రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తమ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరం ఉన్న నాయకు ఫోన్ చేస్తే స్పందిస్తానని అన్నారు. అటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నీకు అండగా నేనున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల యువసేన నాయకులు బాధరా గాని రాకేష్, మటికే శ్రీనివాస్, లెంకల శ్రీనివాస్‌రెడ్డి, లాండే రాజు, పిఏసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిరుపేదలకు వరం

## -ఎంపిపి జినుగు అనిమిరెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు నిరుపేదలకు వరం అని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పేరికెడు గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వాళ్లందరికీ కళ్ల అబద్దాలు, ముందులు పంపిణి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ చిన్నాల తారాశ్రీ రాజాబాబు, ఎంపిటిసి బండి అనూష రాజబాబు, ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, వెంకటచారి, ఎండి అంజద్, గారే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించాలి

పర్వతగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

శక్తి కేంద్ర అధ్యక్షులు నిర్ణయించిన తేదిలలో 200 మంది తగ్గకుండా ప్రతి శక్తి కేంద్రంలో సమావేశం నిర్వహించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# విద్యుత్ కోతలు ఎత్తివేయాలి



టేకులపల్లి,ప్రభాతవార్త:

విద్యుత్ కోతలు ఎత్తి వేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం సబ్ స్టేషన్ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఆనంతరం వినతిపత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా నాయకులు డి.ప్రసాద్, మండల కార్యదర్శి ధర్మపూరి వీరబ్రహ్మాచారిలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇస్తున్నమని ప్రచారం చేసుకుంటూ 24 ఒగల కరెంటు కటింగ్ ఇస్తున్నారని, ఎద్దేవ చేశారు. విద్యుత్ కోతల వలన రైతాంగం ఇతర కుటీర పరిశ్రమలు తీవ్ర ఇబ్బందలను ఎదుర్కోంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగం వరి,మొక్కజోన్న ,మిర్చి త ఓటలకు నీరును కట్టుకోవాలంటే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నదని అన్నారు. రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపధ్యంతో ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం24 గంటల కరెంటును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజలకు అదనంగా విధించిన ఎసిడి బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్లు విద్యుత్శాఖ అధికారులు ప్రకటించారని దాన్ని తక్షణమై అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఏసిడి పేరుతో వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల నాయకులు జర్పులా సుందర్, భూక్య పంతులు, భూక్య లాల్య, బానోఎత్ లింగ, ఈసం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




## మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని మద్రాస్తండా పంచాయతీ పరిధిలోని కొండంగుల బోడు గ్రామంలో గల శ్రీశ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవము ఈ నెల 17 నుంచి జరుగు ఉత్సవాల గోడపత్రికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, టీపీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్నాయక్, స్థానిక సర్పంచ్ మాలోత్ రాజేందర్నాయక్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.మహాశివరాత్రి రోజున కైలాసనాథ కోణంలో జరిగే వేడుకల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ నెల 17న అంకురార్పణ, 18న స్వామి వారి కళ్యాణం,23న రథోత్సవం,24న బండ్ల తిరుగుట(థోపోత్సవం),25న వసంతోత్సవం, నాగవళి,4న 16 రోజుల పండుగ నిర్వహించ బడునని ఈ కార్యక్రమంను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారి కేలోత్శంకర్, జేఏసి విద్యుత్శాఖ చైర్మన్ జర్పులా రాజేందర్నాయక్, స్థానిక నాయకులు జర్పుల దసురు, జర్పుల హిరాలాల్, లచ్చు, హథీరాం, పత్తి, ఈరు, రాందాస్, బాలాజీ, భద్రం, వీరన్న, వీరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీఆర్టీయు 53వ ఆవిర్భావ దినోత్సవం

టేకులపల్లి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం వద్ద పీఆర్టీయు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆసంఘం మండల శాఖ ఆధ్వర్యంతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అద్యక్షుడు జి. మోతిలాల్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వరరావు,రవిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు.1970 ఫిబ్రవరి 9న సంఘం ఆవిర్భావం నుండి ఈ 5 దశాబ్ధాల కాలంలో ఉపాధ్యాయులకు ఆర్ధిక పరమైన, సర్వీస్ పరమైన ఎన్నో ప్రయోజనాలను చేకూర్చడంలో పిఆర్టీయు కీలక భూమిక పోషించిందన్నారు. పీఆర్సి , సీపిఎస్ ఉద్యోగులకు ఫ్యామిలి పెన్షన్ ఇప్పించిన ఘనత సంఘానిదేనని, ఉపాధ్యాయుల పదోన్నతతి,బదిలీల ప్రక్రీయను సాధించుకున్నామని, అవసరమైతే ఉద్యమం చేసి రాబోవు కాలంలో మరిన్ని ప్రమోజనాలు సాధించి పెడతామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టి. సర్కార్, రాష్ట్ర కార్యదర్శి బియంవి నిర్మల, జిల్లా ఉపాధ్యాక్షులు టి. రవిందర్, జిల్లా కార్యదర్శి కె. ప్రసాద్, సత్యనారాయణ, బి. బాలాజీ, పి. సమ్మయ్య, బి.రమేష్, డి.రాజేష్ఖన్నా, జె. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:

వైరా మండలం పాలడుగు గ్రామంలో ఏఐసిసి పిలుపుమేరకు హాత్ సే జోడో యాత్ర నిర్వహించారు. హాత్సే హాత్ పిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పాలడుగు గ్రామంలో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాదడుతూ వైరా నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మోదుగు రమేస్, కోసూరి వెంకటరమణ, పుట్టా రామారావు, కట్ల సాయికిరణ్, షేక్ మహ్మద్ అలి, బలుగూరి సైదుబాబు, మోదుగు కాంతారావు, గణపారపు రాధాకృష్ణ పాల్గొన్నారు.



## ఖబరస్తాన్కు స్థలం కేటాయించాలంటూ రాస్తారోకో



వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:

వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో ఖబరస్తాన్ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలోని వైరా–మధిర ప్రధాన రహదారిపై ముస్లీం సోదరులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటసేపు రాస్తారోకో నిర్వహించడంతో వైరా–మధిర రోడ్డుపై ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. దశాబ్దాలుగా రెబ్బవరం గ్రామంలో ఖబరస్తాన్ లేకపోవడంతో మృతి చెందిన ముస్లీం మృతదేహాలను ఆ గ్రామంలో చెరువు కట్టపై ఖననం చేస్తున్నారు. గ్రామంలో ఇప్పటివరకు గెలిచిన సర్పంచ్లు, ఎంపిటిసిలతో పాటు ఉన్నతాధికారులకు ఎమ్మెల్యేకు వారు అనేకసార్లు తమ సమస్యను తెలిపారు. రెబ్బవరం గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల పట్ల స్థలం కేటాయించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ వెంటనే రెబ్బవరం గ్రామానికి వెళ్లి ముస్లీం పెద్దలతో మాట్లాడి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు షేక్ లాల్బాషా, షేక్ సిరాజ్ఉద్దీన్, షేక్ అంకుష్, షేక్ మదార్, షేక్ లతీఫ్, షేక్ పీర్, షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్వో మాలతి

వైరారూరల్, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో నిర్వహిసునతననన కంటి వెలుగు శిబిరాన్ని ఖమ్మం డిఎంహెచ్వో మాలతి గురువారం సందర్శించారు. శిబిరం నిర్వహణ గ్రామస్థుల హాజరు కంటి అద్దాలు పంపిణీ తదితర అంశాలను వైద్య సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కంటి వెలుగు శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ బాంధవి, ఉదయలక్ష్మి, కంటి వైద్యనిపుణులు వుండ్రు శ్యామ్బాబు, సూపర్వైజర్లు అనంతరాములు, శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, సర్పంచ్ సాదం రామా రావు, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## ట్రాక్టర్ ఢీ కొని యువకుడు మృతి

టేకులపల్లి,ప్రభాతవార్త:



టేకులపల్లి మండలంలోని టేకులపల్లి తడికలపూడి రహాదారిలో ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న దిచక్రవాహానం ఢీ కొని యువకుడు మృతిచెందిన సంఘటన గురువారం ఆర్ధరాత్రి జరిగింది. టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ కథనం ప్రకారం అనిశెట్టి పల్లి వాగునుండి ఇసుక రవాణ చేస్తున్న చంద్రుతండా పంచాయతీ ధర్మతండాకు చెదిన ట్రాక్టర్ తడికలపూడి వైపు వెళ్తుంగా సింగరేణి మండలంలోని పోలంపల్లి మోకాళ్ల రామయ్యగుంపుకు చెందిన అరెం వేణు (18) తడికలపూడి గ్రామంలోని పెదనాన్న ఇంటికి వెళ్లి టేకులపల్లి వైపు వస్తుండగా రాళ్లవాగు సమీపంలో ఇసుక ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనంను ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న అరెం వేణు అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటన పై కేసు నమోదు చేసుకొని ట్రాక్టర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పోడు భూములకు పట్టాలిచ్చేందుకు సర్వం సిద్ధం

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9

పోడు సాగుదారులకు సంబందించి ప్రభుత్వం పట్టాలిచే ్చందుకు సిద్ధంగా ఉందని సింగరేణి మండల ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో పోడుభూముల ఎస్డిఎల్సి డిఎల్సి సమావేశంలో కలెక్టర్, ఐటిడిఎ పివో, డిఎఫ్ఓల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు ఎంపిపి తెలిపారు. సింగరేణి మండలానికి సంబందించి పోడుభూముల ఫైల్స్లను స్వీకరించటం జరిగిందన్నారు. ప్రతి పోడుసాగుదారుడికి పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్, వైరా ఎంఎల్ఏ రాములునాయక్కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాండ్యానాయక్ పాల్గొన్నారు.




## వడ్లగూడెం దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ రహదారికి

### ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా కోటి నిధులు మంజూరి

*దమ్మపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*



ఎన్ఆర్ఇజిఎస్ నుండి మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ రహదారి నిమిత్తం రూ.1కోటి మంజూరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం ఆలయ చైర్మన్ రావు గంగాధర్‌రావు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కాగా గంగాధర్‌రావును తుమ్మల శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రావు గంగాధర్ మాట్లాడుతూ ఇటీవల తుమ్మల దేవాలయానికి వచ్చి సమస్యలను అడగ్గా ఆలయ రహదారి సమస్య తెలపగా తక్షణం స్పందించిన తుమ్మల పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబల్లి దయాకర్‌తో విషయం మాట్లాడారని అన్నారు. దీనిపై యర్రబల్లి హామీ ఇచ్చిన నేపథ్యంలో తాజగా ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద రూ.1కోటి నిధులు మంజూరి చేయడం జరిగిందని ఇందుకు గాను తమ్మలకు తాము ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, ఆలయ కమిటీ సభ్యులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన



*దమ్మపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పట్వారిగూడెం రైతు వేదిక వద్ద పామాయిల్ సాగులో యాజమాన్య పద్ధతులపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సాగు విస్తీర్ణం పెంచుట గురించి,సాగు విధానం గురించి వివరించారు. ఈ క్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మరియన్న మాట్లాడుతూ రాష్ట్రంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలాలు పామాయిల్ సాగుకు హబ్‌గా ఉన్నందున గర్వపడుతూ ఇంకా మండలంలో రైతులందరూ ముందుకు వచ్చి పామాయిల్ విస్తీర్ణం పెంచాలని కోరారు. ఇందుకు రైతులు దరఖాస్తు ఫారాలు మీ పరిధిలో అధికారులకు లేదా ఫీల్డ్ అసిస్టెంట్‌లకు అందజేయాలని సూచించారు. ఎడిఎ అఫ్జల్‌భేగం మాట్లాడుతూ రైతు సోదరులందరూ మొక్కల్లో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేయాలని కోరారు. అదే విధంగా జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు ప్రతీ చిన్నసన్నకారు రైతులు మిగిలి ఉన్న భూమిలో కూడా పామాయిల్ మొక్క నాటి భవిష్యత్‌లో లాభసాటి రైతుగా కుటుంభం సుఖసంతోషాలతో వెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, పామాయిల్ కర్మాగార మేనేజర్ బాలకృష్ణ, ఎఓ చంద్రశేఖర్‌రెడ్డి, చెలికాని సూరిబాబు, సర్పంచ్ మొగిలి అంజలి, మోహన్‌రావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డకు సెంట్రల్ యూనివర్శిటీలో పిహెచ్‌డి సీటు

*దమ్మపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*



ఆదివాసీ గిరిజన బిడ్డ అయిన పెనుబల్లి సాగర్‌కు ప్రముఖ హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పిహెచ్‌డి యానిమల్ బయాలజీ సీటు వరించింది. సాగర్ దమ్మపేట గిరిజన గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి అనంతరం శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పూర్తిచేసి వరంగల్ కాకతీయ యూనివర్శిటీలో పిజి పూర్తి చేశారు. తనకున్న పరిశోధన ఆసక్తితో ఇప్పుడు హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 3వ ర్యాంకు సాధించి తనకున్న మేధస్సుతో పరిశోధన రంగంలో ప్రత్యుత్పత్తి జీవశాస్త్రంలో ఒక నూతన పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఇందుకుగాను సహకరించిన పరిశోధన పర్యవేక్షకులు ప్రొఫెసర్ కె శ్రీనివాస్, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఐటిడిఎ ఇఇ తానాజిని సన్మానించిన ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*



ఐటిడిఎ ఇఇ తాతాజి మొదటి మొదటిసారి అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన నేపథ్యంలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి గురువారం ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట మండలానికి పనుల పరిశీలనకు వచ్చిన ఐటిడిఎ ఇఇ తానాజిని కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎస్ఓ సురేష్, డిఇ రామిరెడ్డి, ఎఇ ప్రసాద్, సూపరింట్‌డెంట్ ప్రసాద్, ఎంపిటిసి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయభవాని ఆలయం వద్ద అన్నదానం

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీ వద్ద వేంచేసి ఉన్న శ్రీ మేల్‌మరవర్తూర్ విజయ భవాని అమ్మవారి జాతర వేడుకలను పురష్కరించుకొని గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారం రాధ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మను దర్శించుకున్న తాటి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురంలో వేంచేసి ఉన్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతర వేడుకలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అమ్మవారి తరునాళ్ళు పురష్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్న తాటి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయతో గ్రామస్థులంతా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.



## యువత అన్ని రంగాల్లో రాణించాలి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*



నేటి యువత అన్ని రంగాల్లో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని దొంతికుంట, గౌడబజార్‌లకు చెందిన యువతకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మేనల్లుడు ప్రదీప్ చంద్ర ద్వారా ఏర్పాటు చేసిన వాలీబాల్ కిట్‌లను ఎంపిపి, ఎస్ఐ రాజేష్ కుమార్‌ల చేతుల మీదుగా క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, నార్లపాటి రాము, తాడేపల్లి రవి, సాధు జ్యోత ్నబాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన చుండ్రు దుర్గారావుకు చెందిన డాబా ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి గృహోపకరణాలు కాలిపోయాయి. దీంతో దాదాపు రూ.2లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

## ప్రజా సమస్యల పరిష్కారంకు పాదయాత్ర

### విభజన హామీలను విస్మరించిన కేంద్రం

### సీపీఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు

*భూపాలపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టాలను విస్మరించిందని, ప్రజా సమస్యల పరిష్కారంకు పాదయాత్ర నిర్వహిం చట జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, కాజీపేట కోచ్ ప్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం వంటి విభజన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా జాప్యం చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం మార్చ్ 17 నుండి ఎప్రిల్ 17 వరకు సుమారు 30 రోజుల పాటు సీపీఐ మహాపాదయాత్ర నిర్వహించటం జరుగుతుందన్నారు. సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కోసం పోరాట కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలుకై ప్రజలను సమీకరించి సుమారు 700 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు మహాసభలను నిర్వహించి ప్రజలను సన్నద్ధం చేయటం జరుగుతుందని వెల్లడించారు. మహబూబాబాద్, భూపాలపల్లి వరంగల్, హన్మకొండ, జనగామ, ములుగు జిల్లా కార్యదర్శులు బి విజయసారధి, కొరిమి రాజ్‌కుమార్, మేకల రవి, సిహెచ్ రాజారెడ్డి, కర్ర బిక్షపతి, తోట మల్లిఖార్జునరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, సోత్కు ప్రవీణ్, పాల్గొన్నారు.

# పార్టీకి వెన్నుపోటుదారులు మీరు

**రాములునాయక్ లేకపోతే**

**ఆధార్‌కార్డును మార్చుకునేవాళ్ళు**

**చిత్తశుద్ధి ఉంటే**

**రాజీనామా చేయండి**



*వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:*
వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆనాడు బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఇండిపెండెంట్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కష్టపడ్డామని ప్రకటన చేసే మీరే నిజమైన వెన్నుపోటుదారులు, ఎమ్మెల్యే రాములునాయక్ లేకపోనతే మీ ఆధార్‌కార్డు ఎక్కడుండేవి? బిఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే రాములునాయక్ 2014 నుంచి ప్రజలల్లోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ ప్రజల అభిమానం పొందారని అన్నారు. మీకు రాజకీయ బిక్ష పెట్టిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు రాబోయే రోజుల్లో మీకు వెన్నులో వణుకు పుట్టించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గుర్తుపెట్టుకోండని హెచ్చరించారు. మేము నాయకులు కాంట్రాక్ట్‌లు చేసి అప్పన్నంగా వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేయడం లేదని, కోట్ల రూపాయలు అడ్డదారుల్లో సంపాదించలేదని, ధనమదంతో జనాలను కొందామని చూస్తే మీకు బుద్ది చెలా చెప్పాలో ప్రజలకు తెలుసు అని ఘాటుగా విమర్శలు చేశారు. నాలుగుసార్లు పార్టీలు మారిన మీరు చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీలు మార్చి ఇప్పటికే ఏ పార్టీలో ఉన్నారో చెప్పే దమ్ములేని నాయకులు మీరు అని యద్దేవ చేశారు. ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆనాడు యుఎస్ఏలో ఉన్న ఈనాడు ఇక్కడ ఉన్న ఎప్పుడు కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి కెసిఆర్‌కి నాయకత్వాన్ని బలపరుస్తూ నిబద్దత పనిచేసిన నాయకుడని, క్రమశిక్షణను గుర్తించి పదవులను ఇచ్చారని ఇది గుర్తుపెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ నెల15వ తారీఖున జరుగు ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. ఈ సమావేశంలో వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, కౌన్సిలర్ విశ్వేశ్వరరావు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మచ్చా బుజ్జి, మండల ప్రధాన కార్యదర్శి అమరనేని మాధవరావు, మిషన్ భగీరధ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రవి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సాదం రామారావు, ఎంపిటిసి వెంకటరామిరెడినడ, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,మండల బిసి సెల్ అధ్యక్షులు వాకదాని వెంకటేశ్వరరావు, మైనారిటీ అధ్యక్షులు షేక్ సైదా, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, మండల కార్మిక విభాగం గంగదేవు నరేష్, రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ సింగారపు నరేష్, పట్టణ నాయకులు సూర్యదేవర శ్రీధర్, ఏదునూరి శ్రీను, కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, తాటిపల్లి సుధీర్, కౌన్సిలర్లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, వేల్పుల మురళి, మేరుగు రత్నరాజు, సర్పంచ్‌లు భద్రయ్య, పట్టణ నాయకులు లగడపాటి ప్రభాకర్, కన్నెగంటి హుస్సేన్, గుగులోతు రవి, మండల నాయకులు కొప్పుల వెంకటేశ్వర్లు, కస్తాల సత్యనారాయణ, తాటిపూడి ఉప సర్పంచ్ సత్యానంద్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి కెటిఆర్‌ను కలిసిన మాజీ మంత్రి బానోతు మదన్‌లాల్

*వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావును వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధితో పాటు పలు విషయాలు చర్చించారు.

# విలేకరులకు వెంటనే ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

*వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:*
వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విలేకరుల వృత్తి నిర్వహిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇళ్ళ స్థలాలను కేటాయించాలని టిపిసిసి సభ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు డిమాండ్ చేశారు. వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షను సందర్శించి వారు మీడియా మిత్రులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కట్ల సంతోష్, కట్ల శ్రీకాంత్, ఆకుల అప్పారావు, బండ్ల కృష్ణ తదితరులు సంఘీభావం తెలియజేశారు.




## వైరాలో జర్నలిస్టుల రిలే నిరహార దీక్షలు

*వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:*



వైరా మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు గురువారం రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల దీక్ష శిబిరాన్ని వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెరుకూరు చలపతిరావు, నాయకులు కంకణాల అర్జున్‌రావు, మాజీ శాసనసభ్యురాలు చంద్రావతి శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇళ్ళ స్థలాల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్షనయంగా వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఇళ్ళ స్థలాలు సాధించేంత వరకు రిలే నిరహార దీక్షలు కొనసాగుతాయని కలిసికట్టుగా జర్నలిస్టులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకి నాలుగుసార్లు వినతిపత్రం అందించిన నేటి వరకు తమ ఇళ్ళ స్థలాలు కేటాయించలేదని జర్నలిస్టులు తెలిపారు. ఈ శిబిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సూతకాని ప్రేమ్‌చంద్, భూక్యా శ్రీను, నందిగామ మనోహర్, నవీన్, సాయి, రఫి, చెర్రి, కృష్ణ, రవి, అతావుల్లా, వినోద్, రవి, ఆది ప్రేమ్, వల్లెపు రాము, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, ఏపూరి రాజారావు, ఏడునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# పదవులు వదలి పార్టీ వీడండి

**-ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సిలను**

**విమర్శించే స్తాయి కాదు**

**-రిజర్వేషన్ లేని నియోజకవర్గాల్లో**

**అభ్యర్డులను ప్రకటించండి**



*కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 9*
బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఎంఎల్‌ఏ సహకారంతో వచ్చిన పదవులను వదిలేసి పార్టీని వీడిపోవాలని మండల బిఆర్ఎస్ పారీ ట అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన నియోజకవర్గాల్లో నేతల మధ్య చిచ్చు పెట్టి అమాయక గిరిజనులకు డబ్బు ఆశ చూపి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ జీవితం గడుపుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ లేని నియోజకవర్గాల్లో తమ అభ్యర్డులను ప్రకటించకపోవడంతో వారి రాజకీయం అందరికీ తెలుస్తుందని ఎద్దేవా చేసారు. జనరల్ నియోజకవర్గాల్లో ప్రజలు చైతన్యవంతంగా ఉండటం వల్ల వారి ఆటలు కొనసాగవని తెలిపారు. వైరా నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన ఎంఎల్‌ఏ రాములునాయక్ స్వశక్తిపైనే ఇండిపెండెంట్‌గా గెలుపొందాడని అన్నారు. ఎంఎల్‌ఏ రాములునాయక్, ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్‌ను విమర్శించే స్థాయి పొంగులేటి వర్గీయులు బొర్రా రాజశేఖర్‌కు లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీపై గెలిచిన అభ్యర్డులు వేరేదానికి వెళ్లాలనుకుంటే రాజీనామా చేసి పోవాలన్నారు. ఎంఎల్‌ఏ చొరవతోనే నేడు పొంగులేటీ వరీ ్గయులుగా చెప్పుకుంటున్నవారు పదువులు అనుబవించారని తెలిపారు. ప్రలోభాలకు లొంగిపోకుండా కార్యకర్తలు పార్టీకి కట్టుబడి ఉండాలన్నారు. కొందరు డబ్బుకు ఆశ పడి కన్నతల్లి వంటి బిఆర్ఎస్ పార్టీని మోసం చేయడం సిగ్గుచేటన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న చేష్టలు చూస్తుంటే కె ఎ పాల్ గుర్తుకు వస్తున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. వైరా నియోజకవర్గంలో ప్రస్తుత ఎంఎల్‌ఏ మరోసారి భారీ మెజార్టితో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికే మార్గదర్శకంగా మారిందన్నారు. ఎంఎల్‌ఏది స్వచ్ఛమైన మనసు అని ఎవరికీ ఎప్పుడూ చిన్న హానీ కూడా తలపెట్టలేదని, భద్రాచలంలో రాములు వారు ఎలా వెలిసారో వైరా నియోజవర్గంలో ఎంఎల్‌ఏ అంత స్వచ్ఛమైన మనసుతో పరిపాలన అందిస్తున్నారని అన్నారు. పొంగులేటి వర్గీయులు చేస్తున్న అవాకులు చెవాకులకు ప్రజలు సరైన సమయంలో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఉభయ ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్‌పార్టీ తిరుగులేని స్తానాలను గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, దుగ్గినేని శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు రఘు, జాలా సాంబ, సక్రు నాయక్, పాషా, అడపా పుల్లారావు, పప్పుల నిర్మల, బత్తుల శ్రీనివాసరావు, శివరాత్రి అచ్చయ్య, షంషుద్దీన్, బానోతు కుమార్, ఆంగోతు మత్రు, వాంకుడోతు నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

## ఓసి ప్రభావిత గ్రామాలకు నిదులు కేటాయించాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 9*



సింగరేణి కాలరీస్ కంపెనీ నిర్వహిస్తున్న ఓపెన్‌కాస్టు ప్రభావంతో ఇబ ్బందులు పడుతున్న గిరిజన పంచాయతీలకు నిదులు కేటాయించాలని కోరుతూ గురువారం కొత్తగూడెం జిఎం ఆఫీసుల మండల బిఆర్ఎస్ నాయకులు సింగరేణి సంస్ద డైరక్టర్ ఎం బలరాంనాయక్‌కు వినతిపత్రం అందజేసారు. సింగరేణి సంస్థ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరినట్లు నేతలు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, తొడిదలగూడెం సర్పంచ్ బానోతు కుమార్, అజ్మీర వీరన్న, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్, హారు నాయక్, నాగేంద్ర నాయక్ పాల్గొన్నారు.




## డీడీలు కట్టిన గొల్ల కురుములకు గొర్లు పంపిణీ చేయండి

### అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, ఫిబ్రవరి 08,ప్రభాతవార్త:*



రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా శాసన సభలో గురువారం సత్తుపల్లి నియోజకవర్గంలో డీడీలు కట్టిన గొల్ల కురుమలకు గొర్లు పంపిణీ చేయాలని అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే ప్రస్తావించారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో గతంలో డీడీలు కట్టి ఉన్నారని, అట్టి డీడీలను మేజర్ గ్రామ పంచాయతీలకు మరియు మారు మూల గ్రామాలలో ఉన్నటు వంటి వారికే ఇస్తామంటుందని,అయితే మున్సిపాలిటీలో డీడీలు కట్టిన వారిని కూడా పరిశీలించి ఇవ్వాలని ఆయన అన్నారు. సత్తుపల్లి నియోకవర్గ వ్యాప్తంగా గొల్ల కురుములు చాలా మంది డీడీలు కట్టి ఎదురు చూస్తు న్నారని, వారందకి గొర్లు ఎప్పుడ పంపిణీ చేస్తారో హామీ ఇవ్వాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీనివాస్ యాదవ్ ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు డీడీలు కట్టినటువంటి గొల్ల కురుములను పరిశీలించి మార్చి, ఏప్రిల్ నెలలో గొర్లు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంత్రి హామీ ఇచ్చారు.

## బీసీ సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి

*సత్తుపల్లి, ఫిబ్రవరి 09,ప్రభాతవార్త:*



బీసీలు ఎదుర్కొంటున్న టువంటి వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణ్య, ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గురువారం పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ధర్నా అనంతరం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో జరిగిన బీసీ మేథావుల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్ మరియు ఆ సంఘం జాతీయ కన్వీనర్ బొజ్జా కృష్ణలు కేంద్ర మంత్రి రాందాస్ అధ్వానిని కలిసి బీసీలు ఎర్కొంటున్న సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలని పలు సమస్యలపై కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు, ఆ సంఘం జాతీయ నాయకులు లాల కృష్ణ, జి. సత్యం, మేడేపల్లి కృష్ణమాచారి, లింగబోయిన పుల్లారావు మరియు రాష్ట్ర , జాతీయ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.


## అల్పాహారానికి వితరణ చేసిన క్రిసెంట్ ఫార్మాస్యూటికల్ అధినేత జానిమియా

*కల్లూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉత్తమ ఫలితాల కోసం 40 రోజుల పాటు స్నాక్స్, ఉప్మా, టిఫిన్ అందించేందుకు క్రిసెంట్ ఫార్మాస్యూటికల్ అధినేత జానిమియా 40 రోజులు పాటు రూ. 40 వేలను అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మధవరావు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి ఆర్థిక సహాయం చేసిన జానిమియాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలకు కృషిచేయలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చందర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్లకు సహకరిస్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

*తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నేపల్లి శ్రీనివాసరావు, మార్తమ్మ దంపతుల కుమార్తెలు శ్రావ్య, శ్రీ సాత్విక ఓణీల అలంకరణ వేడుకకు గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివా సరావు, తల్లాడ ఎస్ఐ పి. సురేష్, తహశీల్దార్ శ్రీలత, ఎంపిడిఓ రవీంద్రారెడ్డి, ఎంఈఓ దామోదర్‌ప్రసాద్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, పిఆర్ఎఈ అశోక్‌లతో పాటు జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, ఎండి. బహుదూర్, తాళ్ళూరి దర్గయ్య, గొడ్ల బాబూరావు, డి. వెంకటలాల్, బాలపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం హెచ్‌ఎం మాదినేని నర్సింహారావు పాల్గొన్నారు.

## మార్పు స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయం


*తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ నిర్మల కుటుంబాన్ని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత గురువారం పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన నిర్మల కుమారుడు ఆదాం తలసేమియా వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, సభ్యులు షేక్ ఆష్రిఫ్, కురుమిండ్ల రవికిషోర్, బూర్గు లాలయ్య, గుత్తికొండ నిర్మల, గుత్తికొండ వినోద్, గుత్తికొండ రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కాటంనేని నాగయ్య మృతిపట్ల ఎమ్మెల్యే సండ్ర తీవ్ర సంతాపం

*కల్లూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాటంనేని నాగయ్య (85) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కాటంనేని నాగయ్య కుమారులు ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్‌లతో చరవాణి ద్వారా మాట్లాడి ఓదార్చారు. నాగయ్య మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు నాగయ్య భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి బీరవల్లి రఘు, జడ్పీటిసి కట్టా అజయ్‌కుమార్, సత్తుపల్లి మున్సిపాలిటి చైర్మన్ కూసంపూడి మహేష్, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, డీసీసీబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జడ్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాశన వేడుకలు


*తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు విద్యాభ్యాసం, అన్నప్రాశన లాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సూపర్‌వైజర్ రోజా, ఎంపిటిసి తిరుమలదేవి, అంగన్‌వాడీ టీచర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సంభాని

*పెనుబల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన పెనుబల్లిలో ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లెల్లి మారేశ్వరరావు కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మారేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించి, కుటంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, రాష్ట్ర ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్, వడ్లమూడి కృష్ణయ్య, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, కేదాసి రాంబాబు, చిల్లపల్లి నరసింహారావు, పోతురాజు నరేంద్ర, సీతారాములు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరి రామిశెట్టి మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపో నుంచి నీలాద్రికి ప్రత్యేక బస్సులు: డిఎం

*సత్తుపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:*



మహా శివరాత్రి పర్వ దినం సందర్భంగా ఈనెల 18 నుంచి నీలాద్రి ఈశ్వర ఆలయానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి నట్లు సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రటకలో పేర్కొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా కలియుగ ప్రత్యక్షదైవం నీలాద్రీశ్వర ఆలయానికి సత్తుపల్లి బస్టాండ్ నుంచి ఉదయం 4.గం నుంచి ప్రతి 5. నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పెద్దలకు టికెట్ చార్జి రూ. 50, పిల్లలకు రూ. 30 అని తెలిపారు. వీఎం బంజర్ నుంచి నీలాద్రికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# నూతన వధువును ఆశీర్వదించిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు

కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంతోటి అచ్చయ్య, విజయ దంపతుల కుమార్తె వివాహ ప్రధానానికి ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోతు సునీత, సొసైటీ చైర్మన్ తీర్ధాల చిదంబరావు, సర్పంచ్‌లు జాటోత్ జాయ్ లూసీ, అజ్మీర రాందాస్ నాయక్, కొత్త లింగాల ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జి.గబ్బు నాయక్, బానోత్ రాందాస్ నాయక్, ఎలమద్ది నర్సింహారావు, కేలోత్ భాస్కర్‌నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జ్ నంబూరు దయాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, షేక్ ఫతేహమ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఏపూరి మహేంద్రకుమార్, రాయల లక్ష్మయ్య, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్, కాంట్రాక్టర్ రామళ్ళ రామ్మూర్తి, జర్నల రమేష్, ఎండి జావీద్, మేదర శ్రీనివాస్, గుడివాడ శ్రీనివాస్, చిలుముల సర్వయ్య, పప్పుల వెంకటేశ్వర్లు, గుండ్ల రవిబాబు తదితరులు హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. అదే విధంగా ఎంపీడీవో కోట రవికుమార్, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్, ఏవో బి.తారాదేవి, డాక్టర్ నెల్లూరి చందనలు వధువును ఆశీర్వదించారు. మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు నూతన వధువు ప్రసన్న కుమారిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



# ఉపాధ్యాయ సంక్షేమమే పీఆర్‌టీయు లక్ష్యం

**-జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి**

జనగామ టౌన్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయు లక్ష్యమని జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయు టీఎస్ సంఘ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్ల మహిపాలరెడ్డి, నూకల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కీ.శే.సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా పీఆర్‌టీయు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ యాభై ఏళ్లుగా ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయు లక్ష్యం అని, దాని సాధనకోసం అనేక జీవోలను తెచ్చిందన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు అనుభవిస్తున్న ప్రతీ సౌకర్యం వెనుక పీఆర్‌టీయు కృషి ఉందన్నారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయు సంఘం పటిష్టంగా ఉంటేనే ఉపాధ్యాయులు సంతృప్తిగా పనిచేసే అవకాశం ఉందని, పీఆర్‌టీయు కృషితోనే హరీష్‌రావు అసెంబ్లీలో కొత్త ఈహెచ్ఎస్ పథకాన్ని ఉద్యోగుల ఒకశాతం చందాతో అమలు చేస్తున్నట్లు తెలియచేశారు. అనంతరం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులతో కలిసి విశ్రాంత ఉపాధ్యాయులు నల్లారి విష్ణువర్ధన్‌రెడ్డి, వి.విజయ్‌కుమార్, కె.నర్సింగరావు, డి.విద్యాసాగర్, దానరం బాలయ్య, ఎల్.నర్సింహారెడ్డిలకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఐ.వెంకటిరెడ్డి, పి.యాదగిరి, జి.కేశవరావు, పి.అంజిరెడ్డి, పుల్లారెడ్డి, ఎం.రమేష్, పి.సోమరాజు, నర్సింహారెడ్డి, గణేష్, సత్తయ్య, రవీందర్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డిపై మంత్రి ఎర్రబెల్లి విమర్శలు చేయడం సరికాదు

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ విమర్శించారు. గురువారం ఆయన మాటాడుతూ మంత్రి దయాకర్‌రావు టీడీపీలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌పార్టీని మగతనం లేని పార్టీ అని విమర్శలు చేసి అదేపార్టీలో చేరి ఇప్పుడు రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరియైన పద్ధతి కాదన్నారు. రేవంత్‌రెడ్డి టీపీసీసీ పదవి చేపట్టాక రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలపడిందన్నారు. అదేవిధంగా హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా ప్రజాదరణ పొందుతుంటే అది చూసి ఓర్వలేని మంత్రి భయంతో రేవంత్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు గతంలో టీడీపీలో ఉండి తెరాసకు కోవర్టుగా పనిచేసి నేడు బీఆర్ఎస్‌పార్టీలో ఉండి బీజేపీ పార్టీకి కోవర్టుగా పనిచేస్తున్నారని అందుకే మంత్రి తన తమ్ముడిని బీజేపీలోకి పంపించడం జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో చల్లా తిరుపతి, కోరుకొప్పుల మధు, కోల శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్, మామిండ్ల శ్రీనివాస్, భూక్య అరుణ్, రాజేష్‌రెడ్డి, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గండ్లూరి కిషన్‌రావు 47వ వర్ధంతి



ముదిగొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

బాణాపురం గ్రామంలో సీపీఎం నాయకులు అమరజీవి గండ్లూరి కిషన్‌రావు 47వ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... నాడు గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య పెత్తందార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు అండగా ఎర్రజెండా నీడన భూమి కూలీ పోరాటాలు నిర్వహించి పాలేరుల వెట్టి చాకిరి విముక్తికై గండ్లూరి కిషన్‌రావు ప్రజా ఉద్యమాలు నిర్వహించి పేదల పెన్నిధిగా నిలిచారన్నారు. నేడు ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించి గండ్లూరి వారసులుగా నిలవాలన్నారు. గండ్లూరి ఆశయాన్ని ఆదర్శమైన జీవితాన్ని నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కమ్యూనిస్టు యోదుడిగా ప్రజల గుండె చప్పుడుగా బాణాపురం గడ్డన జరిగిన ప్రజా పోరాటంలో గండ్లూరి కీలక పాత్ర పోషించి శత్రువుల దాడుల్లో హతమై జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన గొప్ప అమరవీరుడు అన్నారు. సీపీఎం జిల్లా నాయకులు మాదినేని రమేష్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకత వ్యతిరేకమైనదన్నారు. గండ్లూరి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు. బాణాపురం, ముదిగొండ ప్రాంతంలో పెచ్చుమానికులకు వ్యతిరేకంగా గండ్లూరి, బాజీ హన్మంతు, రావెళ్ళ సత్యం, మొక్క చిన్న నర్సయ్య, ఆదెమ్మ, గుండు చుక్కమ్మ లాంటి అమరవీరులు ప్రజల కోసం తమ నిండు జీవితాలను త్యాగం చేశారన్నారు. అనంతరం గండ్లూరి స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు కూరపాటి శ్రీనివాస్, పాల్వాయి పాండురంగారావు, టీఎస్ కళ్యాణ్, కోలేటి ఉపేందర్, మేడి రవి, గ్రామ సర్పంచ్ చింతకాయల రామారావు, వత్సవాయి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై మహిళ దాడి..

**మనస్తాపంతో పురుగుల మందు సేవించిన వ్యక్తి**

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

ఓ వ్యక్తిపై మహిళ దాడి చెయడంతో మనస్తాపంతో ఆ వ్యక్తి పురుగుల మందు సేవించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన పల్లెల చిరంజీవి గోవింద వెంకన్న ఇద్దరు అదే గ్రామానికి చెందిన యలకొండ ముత్తయ్య అనే రైతు దగ్గర ఒక సంవత్సరంకు పాలేరుగా మాట్లాడుకొని పని చేస్తుండగా ఇట్టి క్రమంలో పల్లెల చిరంజీవి సక్రమంగా బాధ్యతతో యజమాని వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా ఆ యజమాని చిరంజీవిని అన్ని వేళలా ఆదుకుంటూ వస్తున్నాడు. ఇది జీర్ణించుకోలేని మరో పాలేరు గోవింద వెంకన్న అతనిపై పలుమార్లు దాడి చేయగా అయినప్పటికి చిరంజీవి ఆ విషయాన్ని గోప్యంగా ఉంచాడు. ఈ క్రమంలో చిరంజీవిని ఫిబ్రవరి 5వ తేదీన వెంకన్న కొట్టడంతో ఇంటికి వచ్చి తన భార్యకు బోరున విలపిస్తూ చెప్పుకున్నాడు. ఈ నెల 6న చిరంజీవి ఎస్సీ కాలనీకి తన అన్నయ్య ఇంటికి వెలుతుండగా వెంకన్న భార్య కౌసల్య కాలనీలో చిరంజీవిని అందరు చూస్తుండగా అతనిపై కర్రతో దాడి చేసి గాయపరచగా మనస్తాపానికి గురైన వెంకన్న అతను పని చేసి రైతు పొలంలో పురుగుల మందు సేవించగా పక్కనే ఉన్న రైతులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చిరంజీవి ఆరోగ్య పరిస్థితి విషమించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం చిరంజీవి భార్య జ్యోతి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నా భర్త మందు సేవించడానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.



# ఏరియా ఆసుపత్రి భద్రాచలంను సూపర్ స్పెషాలిటీ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌గా అభివృద్ధి చేయండి



**-రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్‌ను కోరిన డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు**




భద్రాచలం, ప్రభాతవార్త :: రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలో వైద్యసేవలు, సౌకర్యాలు అభివృద్ధిపరుచుట మరియు విస్తృత పరుచుట, వైద్య విభాగంలోని వివిధ శాఖలలో అనుభవజ్ఞులైన వైద్యులతో గురువారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు డా.తమిళిసైసౌందరరాజన్ మెడికల్ దర్బార్‌ను రాజ్‌భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు పాల్గొని మాట్లాడుతూ .. ప్రస్తుతం ఉన్న ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో 200 పడకల సామర్థ్యం ఉన్నదని, ఈ ఆసుపత్రి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్‌లోని గిరిజన ప్రాంతంకు మెడికల్ హబ్‌గా పనిచేస్తుందని, దీనిని సూపర్ స్పెషాలిటీ మెడికల్ ఇనిస్టిట్యూట్‌గా, సెంట్రల్ హెల్త్ మిషన్ ద్వారా కానీ, రాష్ట్ర మెడికల్ బడ్జెట్ నుండి కానీ అభివృద్ధి పరిచి కొత్తగూడెంలోని మెడికల్ కళాశాలకు అనుసంధానం చేయాలని కోరారు. దీని వలన అత్యంత వెనుక బడిన పేద ప్రజలకు గిరిజనులకు ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించవచ్చునని, వైద్య విద్యార్థులకు శిక్షణ మెరుగు పరుచునని అన్నారు. అదేవిధంగా తలసేమియా, సికిల్‌సెలేమియా వార్డు అభివృద్ధి చేసి, పూర్తి చేయుటకు అదనపు నిధులు సమకూర్చి ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో అనుసంధానం చేయాలని కోరారు. ఈ మారుమూల గ్రామాలైన పూసుకుంట, గోగులపూడి గ్రామాలను దత్తత తీసుకుని టీ.బీ వ్యాధి నిర్మూలనకు అందిస్తున్న సహాయంకు గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించి గిరిజన ప్రాంతంలో వైద్యసేవల మరియు సదుపాయాలు అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఆర్‌సీఎస్ సెక్రటరి కే.మదనమోహన్, ఐఆర్‌సీఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు డా.విజయచంద్ర, వై.సూర్యనారాయణ, జీ.రాజారెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

**62 చెక్కులను గాను రూ. 25.13లక్షలు పంపిణీ**

**నేటి వరకు 4117 లబ్దిదారులకు గాని రూ. 17.96కోట్లు పంపిణీ**



ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ః వివిధ అనారోగ్య కారణాలతో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో చికిత్స అనంతరం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను వీడీయోస్ క్యాంపు కార్యాలయంలోని లబ్ది దారులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా చెక్కులను అందజేశారు. మొత్త 62 మందికి గాను రూ. 25.13లక్షల విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు 4117మంది లబ్దిదారులకు గాను రూ. 17.96 కోట్లు విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయకుమార్, ఎఎంసీ చైర్మన్ శ్వేత, వైస్ చైర్మన్ అఫ్జల్, ఆర్‌జేసీ కృష్ణ, వీరునాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దేశానికి అన్నం పెట్టే రైతులను ఆదుకోవాలి

**రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్**

ములకలపల్లి,ప్రభాతవార్త : దేశానికి అన్నం పెట్టె రైతులను ఆదుకోవాలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదా అని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో రైతులతో కలిసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రవికు మార్ మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు తీరని అన్యాయం జరుతుందన్నారు. మోటర్లకు మీటర్లు, విద్యుత్ సవరణ చట్టలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపగాని లక్ష్మీ నరసయ్య,గడ్డం వెంకటేశ్వర్లు,ఖైరు ప్రసాద్, ముదిగొండ శ్రీను,కొయ్యల ముత్తయ్య, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్లకు రూ.42కోట్లు

**కొత్తగూడెం జిల్లాలో 550 పనులకు ఆదేశాలు**

**అత్యధికంగా దమ్మపేటకు రూ.5.28కోట్లు**

**అశ్వారావుపేటపై చిన్నచూపు**



అశ్వారావు పేట-ప్రభాతవార్త భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికోసం ప్రభుత్వం రూ.42 కోట్లను మంజూరు చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. జాతీయ ఉపాధి హామీ పథకం కింద..,పంచాయతీరాజ్ విభాగం వీటిని ఎగ్జిక్యూట్ చేయనున్నది. కొత్తగూడెం-భద్రాచలం పిఆర్ విభాగాల్లోని మొత్తం 12 మండలాల పరిధిలో 550 పనులను చేపట్టనున్నారు. ప్రొసీడింగ్ నెంబర్: డి/5/04/ఎంజీఎన్ఆర్ఇజిఎస్/2022-2023 ద్వారా కలెక్టర్ పాలనాపరమైన మంజూరీ ఇచ్చారు. కొత్తగూడెం పిఆర్ డివిజన్ పరిధిలో అశ్వారావుపేట మండలానికి 29 రోడ్లకు గాను రూ.2.19కోట్లు, దమ్మపేటకు 53రోడ్లకు రూ.5.28కోట్లు, అన్నపురెడ్డిపల్లికి 25 రోడ్లకుగాను 2.05కోట్లు, చండ్రుగొండ మండలానికి 56పనులకు రూ.2.71కోట్లు, ముల్కలపల్లికి 51 పనులకు 3.78కోట్లు, జూలూరుపాడుకి కేవలం 06 పనులకు రూ.25లక్షలు ఇచ్చారు. అదేవిధంగా భద్రాచలం పంచాయతీరాజ్ ఇఇ పరిధిలోగల కరకగూడెం మండలానికి 25 రోడ్ల నిర్మాణానికి రూ.1.15కోట్లు, మణుగూరు లో కేవలం 2 రోడ్లకు రూ.10లక్షలు, గుండాలకి 11 పనులకు రూ.55లక్షలు, అశ్వాపురం లో 19 పనులకు రూ.95లక్షలు, పినపాకకి 45 పనులకు రూ.2.25కోట్లు, చర్ల మండలంలో 8 చోట్ల సిసి రోడ్లకు రూ.36లక్షలు మంజూరు చేశారు. అశ్వారావుపేట మండలంలో 220 చోట్ల సిమెంట్ కాంక్రీట్ రోడ్లకు రూ.16కోట్ల 26లక్షల 70వేలు, భద్రాచలం పిఆర్ డివిజన్‌లో 330 పనులకు రూ.21కోట్ల 62లక్షల 70వేల ను మంజూరు ఇచ్చారు. త్వరలో వీటి పనులు ప్రారంభం కానున్నాయి. ఐతే దమ్మపేటకు మాత్రం అత్యధికంగా నిధులిచ్చి, అశ్వారావుపేటకు మాత్రం ఏదో విదిలించారనే అసంతృప్తి మాత్రం మిగిలిపోతున్నది.



## ఇరసాని వాగుపై వంతెన నిర్మించాలి

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 9 – ప్రభాతవార్త: పాల్వంచ మండలంలోని చంద్రాలగూడెం పంచాయతీకి ఇనానమస్‌గా నిధులు కేటాయించాలని, ఇరసాని వాగుపై వంతెన నిర్మించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు.



చంద్రాలగూడెం ఇనాన్మస్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివాసీ గిరిజనులు సదస్సు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ కొంచెం పార్వతి అధ్యక్షతన జరిగింది. సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ... చంద్రాలగూడెం గ్రామ పంచాయతీ మూడు గ్రామాల ప్రజలు కూర్చొని ఇనాన్మస్ సర్పంచిని ఎన్నుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇటువంటి గ్రామ పంచాయతీలకు పది లక్షల రూపాయలు ప్రోత్సాహంగా ఇస్తానని, ఆ డబ్బులతో పంచాయతీ అభివృద్ధి చేసుకోవాలని మాటలు చెప్పి ప్రభుత్వం నేటికి ప్రోత్సాహక నిధి ఇవ్వకపోగా అభివృద్ధి కోసం డబ్బులు కేటాయించడంలో వైఫల్యం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ కృష్ణ, అజాద్ జాద్స్, పాపారావు, ఈసం రాంబాబు, పోలెబోయిన శాంత, వర్సా రామస్వామి, కుంజా సుధాకర్, కల్తీ నాగేశ్వరరావు, బాలయ్య, కుంజా కృష్ణ, కొర్సా లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లపై కఠిన చర్యలు

**- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్**



కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 9 – ప్రభాతవార్త: రౌడీ షీటర్లు రాబోయే ఎన్నికల్లో ఎటువంటి గొడవలు, నేరాలు చేసినా వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అనానరను. ఎన్నికల సమయంలో మద్యం సేవించి బయట తిరగడం, న్యూసెన్స్ చేయడం లాంటివి చేసిన వారిపై కూడా కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సంఘ విద్రోహ శక్తులతో చేయి కలిపి విధ్వంసం చేసిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని, ఎన్నికల సమయంలో గుట్కా, మట్కా, ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ నేరాలు చేసినా చర్యలు తప్పవన్నారు. ఎవరు కూడా ఎన్నికల సమయంలో ఇటువంటి చర్యలకు పాలుపంచుకోకుండా మంచిగా నడుచుకోవాలని సూచించారు. కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మొత్తం 16 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.